

16లో...

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ చేయాలి

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

నర్సంపేట/చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త

యూరియా కంపెనీ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 03, జనవరి 2026 | 16 పేజీలు


# కొండాను ఢీకొట్టేనా...?

## అక్రమ కేసులపై అడుగు వేసిన అసమ్మతి నేతలు..

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం వచ్చిన రెండేళ్లలో అధికార పార్టీ నేతలపైనే అక్రమ కేసులు నమోదయాన్ని పార్టీ సీనియర్లు ఆరోపిస్తున్నారు. ఎక్కడ లేని విధంగా వరంగల్ తూర్పులో అధికారిక అక్రమ కేసులే ఎక్కువ అయ్యాయని

2 లో..

- మాజీ మంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర డీజీపీని కలిసిన బాధితులు..
- వరంగల్ తూర్పులో జరుగుతున్న ఆగడాలపై ఫిర్యాదు..
- అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్..
- రాష్ట్ర రాజధానికి కొండ వర్సెస్ అసమతి నేతల పంచాయతీ..



వరంగల్ క్రైం జనవరి 2 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు అధికార కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు రాజకీయం తారాస్థాయికి చేరుకుంది. గత కొన్ని నెలలుగా మంత్రి వర్సెస్ అసెంబ్లీ వర్గం రాజుకుంటున్న రగడ రాష్ట్ర డిజిపి కార్యాలయం వరకు వెళ్లింది. ఎస్సీ ఎస్టీ తోపాటు అక్రమ కేసులపై విచారణ జరపాలని అసమ్మతి కూటమి ఫిర్యాదు చేసింది. అధికార పార్టీ కార్పొరేటర్ల పై నాయకులపై పెట్టిన కేసులను తొలగించాలని పోలీసు బాస్ ను కోరింది. అధికార పార్టీలో పరంపర కేసులు ఫిర్యాదులతో వరంగల్ తూర్పు కేంద్ర బిందువుగా మారింది. ఆధిపత్య పోరుతో అక్రమ కేసులతో వరంగల్ తూర్పులో నేతల వైరం కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తోంది. ఎవరేం ఎక్కువగా ఎవరేం తక్కువ కాకుండా రాజకీయ సమరం సాగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం చూసి చూడనట్లుగా వ్యవహరించడం నేతల మధ్య కయ్యం ప్రజా సంక్షేమ అభివృద్ధికి అడ్డుపడుతోంది.

- అభివృద్ధి పనుల పర్యవేక్షణలో కలెక్టర్ బిజీ
- సారలమ్మ ప్రధాన ద్వారం అమరిక పనులు షురూ
- ద్వారం అమరికను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



2 లో..

# మేడారంలో మరో తుది ఘట్టానికి అడుగులు

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపిఎస్ నిత్యం అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ వివిధ శాఖల అధికా రులు పరుగులు పెట్టిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ వన దేవత ప్రధాన ద్వారం అమరిక పనులు ప్రారంభించారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.



16 లో..

# మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యం

**- మహిళాశక్తి పథకంతో మహిళల ఆర్థికప్రగతి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహిళలకు అనువైన, ఆర్థిక ఎదుగుదలకి ఇందిరా మహిళాశక్తి పథకం ఎంతగానో దోహద పడుతుందని, దీనితో మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా జనగామ పట్టణంలోని మున్సిపల్

## కొండాను ఢీ కొట్టేనా..

(మొదటి పేజీ తరువాయి..)

వాపోతున్నారు. ప్రజా క్షేత్రంలో గెలిచిన కార్పొరేట్లతో పాటు సీనియర్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పార్టీలో కార్యకర్త హోదా లేని వ్యక్తికి తూర్పు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి బాధ్యతలు అప్పజెప్పడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూర్పులో కొండా దంపతుల అహంకారపు ధోరణి అనుసరుడి అరాచకం తూర్పు అభివృద్ధికి శాపంగా మారిందని పార్టీ శ్రేణులు చర్చించు కుంటున్నారు. పార్టీ సీనియర్లకు పదవులు కాకుండా అక్రమ కేసులే దక్కాయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొండా దంపతులు ఒకవైపు తూర్పు నియోజకవర్గం కార్యకర్తలు నేతలు కార్పొరేటర్లు నాయకులు మరో వైపు ఉన్నారని చెబుతున్నారు. రాష్ట్ర అధిష్టానం చర్యలు తీసుకొని కొండ దంపతుల నుంచి వరంగల్ తూర్పును కాపాడాలని వేడుకుంటున్నారు. అక్రమ కేసులపై న్యాయ విచారణ జరిపి కార్యకర్తలను కార్పొరేటర్లను కాపాడుకోవాలని లేకుంటే వలస వెళ్లే ప్రమాదం ఉందని సూచిస్తున్నారు. ఇలాగే మరో నాలుగు నెలలు కొనసాగితే వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీకి అధికార పీఠం కష్టమేనని హెచ్చరిస్తు న్నారు. తక్షణమే ఏఐసిసి, టిపిసిసి చొరవ తీసుకొని వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మేడారంలో మరో తుది ఘట్టానికి అడుగులు

(మొదటి పేజీ తరువాయి..)


అభివృద్ధి పనుల పర్యవేక్షణలో కలెక్టర్ బిజీ సమ్మక్క సారలమ్మ గద్దెల అభివృద్ధిలో భాగంగా సారలమ్మ ప్రధాన ద్వారం అమరిక పనులను, నూతనంగా ఏర్పాటు చేసిన మోడల్ క్యూలైన్స్ నిర్మాణ పనులు,గద్దెల చుట్టూ ఏర్పాటు చేసే గ్రిల్స్ పనులను, నూతనంగా నిర్మించిన రహదారులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారలమ్మ ప్రధాన ఆర్చి పిటి భీమ్ అమరిక పనులు ప్రారంభించడం జరిగిందని,పిటి భీమ్ పైన సారలమ్మ వనదేవత వంశవృక్షం, కోయ బొమ్మల లిపి, చిత్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ఆలయ పూజారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# హిడ్మా ఎన్ కౌంటర్లో కాంగ్రెస్ నేత హస్తం!

### హిడ్మా మృతిపై మావోయిస్టుల పొస్టుమార్టం
### సంచలన లేఖ విడుదల
### పిసిసి జనరల్ సెక్రెటరి నల్లపు దుర్గాప్రసాద్ ప్రమేయం
### మా దగ్గర ఆధారాలు ఉన్నాయి..
### ప్రజల చేతిలో శిక్ష తప్పదు
### బికే ఏఎస్ఆర్ డివిజన్ కమిటి విప్లవ పేరిట సంచలన లేఖ విడుదల..

చర్ల, జనవరి2, (ప్రభాతవార్త)

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ నేత మడివి హిడ్మా 2025 నవంబర్ 18న మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందిన సంఘటన దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన విషయం తెలిసిందే..హిడ్మాతో పాటు ఆ ఎన్ కౌంటర్లో మరో ఆరుగురు సభ్యులు మృతిచెందారు. ఎన్ కౌంటర్ పై గత కొంతకాలంగా అనేక సందేహాలు వ్యక్తం అవుతూ వచ్చాయి.మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో హిడ్మా మృతిచెందారని పోలీసు వర్గాలు వెల్లడించగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం విజయవాడ వచ్చిన హిడ్మాను ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆంధ్రా పోలీసులు పట్టుకొని కాల్చిచంపారని పౌర హక్కుల సంఘాలు సానుభూతి పరులు మావో యిస్టు పార్టీ నేతలు ఆరోపించారు. అయితే ఏది నిజం అసలేం జరిగింది అన్నదానిపై కొంత కాలంగా స్తబ్దత నెలకొన్నా నేటి మావోయిస్టుల ప్రకటన ద్వారా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది.విప్లవ పేరుతో విడుదలైన లేఖ అసలా నకిలీనా అనే సందేహాలు మేధావి వర్గాల్లో వ్యక్తం అవుతున్నా దాని కంటే ముందు లేఖలోని అంశాలు తీవ్ర చర్చనీయంగా మారాయి.



**హిడ్మా ఎన్ కౌంటర్లో కాంగ్రెస్ నేత హస్తం..**

మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ కి చర్ల మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నేత టిపిసిసి జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్ హస్తం ఉందని భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటి విప్లవ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం పత్రికలకు లేఖ విడుదల చేసారు.ఇటీవల చత్తీస్గఢ్ అటవి ప్రాంతంలో రహదారి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తామే హత్యచేసామని అందుకు కారణం పార్టీని మోసం చేసానని స్వయంగా ఒప్పుకున్నాడని అందుకే ప్రజాకోర్టులో శిక్ష వేసామని అన్నారు.ఇంకా మా దృష్టిలో కొంతమంది కాంట్రాక్టర్లు ఉన్నారని వారికి శిక్ష తప్పదని అడవిలోకి వెళ్లము తప్పించుకోవచ్చు అని అనుకుంటున్నారు.కానీ మా కాంమ్రేడ్స్ మీ మధ్యనే ఉన్నారని మీకు శిక్ష మీ దగ్గరే వేస్తామని మా కామ్రేడ్ హిడ్మా రాజు మరికొంత మందిని మోసం చేసి మాయమాటలు చెప్పి హాస్పిటల్ కి అని తీసుకు వెళ్లిన కాంట్రాక్టర్ ఎవరో మాకు తెలిసిపోయింది.ఆ కాంట్రాక్టర్ వాయిస్ రికార్డు మాటలు మా దగ్గర ఉన్నాయని సంభందిత కాంట్రాక్టర్ కి సహాయం చేసింది ఎవరో మా విచారణలో తేలిసి oదన్నారు. హిడ్మాను తీసుకెళ్ళం దుకు కారు ఏర్పాటు చేసింది చర్లకు చెందిన నల్లపు దురా ప్రసాద్ అని విచారణలో తేలిందన్నారు కొండె వాయి మార్గంలో మధ్యలో కారును ఆపి అక్కడ కాంట్రాక్టర్ సహాయకుడిగా తెలంగాణా మీదగా ఆంధ్రప్రదేశ్ తీసుకెళ్లి ద్రోహులకు అప్పగించాడని లేఖలో ఆరోపించారు. మా కామ్రేడ్స్ నీకు క్షమా భిక్ష పెడితే నువ్వు మా కాంమ్రేడ్ నే చంపిస్తావా ఖబడ్దార్ దుర్గాప్రసాద్ నీకు ప్రజల చేతిలో శిక్ష తప్పదు అని ఘాటైన హెచ్చరికలు జారీచేసారు. ఇటీవల భద్రాచలంలోని జరిగిన హత్య ఘటనపై లేఖలో పేర్కొన్నారు. కాగా ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ ఉనికి కోల్పోయిన దశలో మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్ కౌంటర్ వెనుక ఓ కాంట్రాక్టర్ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ నేత హస్తం ఉందంటూ విప్లవ పేరుతో విడుదలైన లేఖ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించింది.కాగా మావోయిస్టుల పేరుతో విడుదలైన లేఖపై ఇంటిలిజెన్సీ వర్గాలు ఆరాతీస్తున్నాయి.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

### విజయంతంగా "విద్యుత్ అధికారుల పొలం బాట"
### సూపెరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్

కొత్తగూడెం, జనవరి 2 ప్రభాతవార్త:

రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యలను పరిష్కరించే "విద్యుత్ అధికారుల పొలం బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1250 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు. 1392 వంగిన స్తంభాలను సరిచేశామని, 1652 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 1707 మధ్య స్తంభాలను (ఇంటర్ పోల్స్) ఏర్పాటు చేశామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ కాకుండా ఉండేందుకు సరైన ఎర్తింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఎస్ఈ తెలిపారు.

**రైతులకు సూచనలు:**

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల మోటార్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండటమే కాకుండా నీళ్ల ప్రెషర్ మెరుగ్గా ఉంటదని అన్నారు. ప్రమాద రహిత సర్కిల్గా తీర్చిదిద్దేందుకు "జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

**భద్రతా అధికారులు:**

సర్కిల్లోని డి.ఈ.(టెక్నికల్) అధికారులను ప్రత్యేకంగా సేఫ్టీ అధికారులుగా నియమించి, రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న 362 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచాము.

## బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా ఆలం సత్యనారాయణ

పలిమెల, జనవరి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఆలం సత్యనారాయణ నియమించినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు శుక్రవారం తెలిపారు. ఇది వరకు బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా పని చేసిన జవ్వాజి తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుని పోస్ట్ ఖాళీగా ఏర్పడింది. ఆలం సత్యనారాయణ నియామకంతో పలిమెల మండలంలో మండల అధ్యక్షునికి తెరపడింది. ఈసందర్భంగా సత్యనారాయణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న పరిషత్ ఎన్నికల్లో పలిమెల మండలంలో సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరాట ప్రతిమకు ఆదర్శం పలిమెల వాసులు..

### -ప్రతిపక్షంలో ధైర్యంగా ఉండటం గొప్ప విషయమే
### -పార్టీకి అండగా ఉంటామనే మాట ఎంతో విలువైంది
### -మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పలిమెల, జనవరి 2, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా అధికార పార్టీకి ఎదురుగా నిలబడి బరిలో నిలిచిన పలిమెల బీఆర్ఎస్ పార్టీశ్రేణుల పోరాట ప్రతిమ ఆదర్శమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పలిమెల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మండల పార్టీ అధ్యక్షుడిగా ఆలం సత్యనారాయణను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతిపక్షంలో ఉంటూ ధైర్యంగా ఎన్నికల్లో ముందుకు సాగడం ఎంతో గొప్ప విషయన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పార్టీని వీడినా అధైర్యపడకుండా తమకే మేమున్నాం అన్నా అంటూ ధైర్యం చెప్పిన తీరును ఏనాడు మరిచిపోనని అన్నారు. ఈనాడు డబ్బులు గెలుపునిస్తాయి కావచ్చు కానీ ఎప్పటికి డబ్బులు పని చేయవనే విషయాన్ని గమనించాలన్నారు. డబ్బులు ఉన్నా లేకున్నా ధైర్యంగా బరిలో నిలిచి విజయం సాధించిన వాళ్లు ఎంతో మంది ఉన్నారని, వాళ్లను మనం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ కాలమేనని, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మన అభ్యర్థులే గెలుస్తారని, ఆ దిశగానే మనం సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ పలిమెల మండల అధ్యక్షులు ఆలం సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (పిఏసీఎస్) సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో,రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లబ్దిదారునికి పట్టాపాస్‌బుక్ మరియు ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సొసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు. రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం



**నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త**

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన పల్లికొండ మల్లికాంబ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ వృతురాలు కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము 50 కిలోల బియ్యం సహాయం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైరాల అశోక్ పేర్కొన్నారు. అనంతరం ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వినాయక కమిటీ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి స్థానిక వినాయక కమిటీ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని అందజేశారు అనంతరం ఆ కుటుంబానికి కమిటీ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టు నరికి పర్యావరణం దెబ్బ తీశారు





**్డి గోవిందరావుపేట ప్రభాతవా**

పచ్చని చెట్టు నెలకూల్చి పర్యావరణానికి తీరని నష్టం చేశారని, సిపిఐఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పసర గ్రామంలో నార్లాపూర్ ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గల పచ్చని చెట్టు ప్రజలందరికీ నీడనిచ్చేదని ఆయన అన్నారు. అలాంటి చెట్టును నరకడం ద్వారా ప్రజలు, జంతుజాలం, పక్షులు, నీడ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. పసర గ్రామపంచాయతీ అధికారులు, మరియు పోలీసులు, మరియు ఎలక్ట్రిసిటీ అధికారులకు దగ్గరుండి చెట్టును, నరికి వేయడం అన్యాయమని అన్నారు. ఎండాకాలం వస్తే మారుమూల గ్రామాల ప్రజలు చెట్టు కింద సేద తీరేవారని ఇవన్నీ ఆ అధికారులకు కనపడలేదా, అని ఆయన ప్రశ్నించారు. కొత్తగా ఎన్నికైన పసర గ్రామపంచాయతీ పాలక మండల కి, కనీస అవగాహన లేకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఫారెస్ట్ కార్యాలయంకు ఆనుకొని ఇంత జరుగుతున్న అటవీ శాఖ యంత్రాంగం స్పందించకపోవడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 2:**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత హాజరై మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. ప్రజలు ప్రతి ఇంటి యందు ఇంకుడు గుంతను ఏర్పాటు చేసినచో భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని చెత్తను పరిసర ప్రాంతాల్లో పడవేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవిచంద్ర ,పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉప సర్పంచ్ ఎల్లయ్య వార్డు సభ్యులు, కళాశాల అధ్యాపక బృందం ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయపాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా లింగాలవిజయ

**నర్మెట, జనవరి 2 ప్రభాతవార్త :**



వెల్దండ విజయ పాలఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా లింగాల విజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకేంద్రంలో శుక్రవారం సమావేశమైన రైతులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్‌గా లింగాలపద్మ, పాతూరి లలిత, గోల్కొండ రమాదేవి, ఏలూరి కళ్యాణం, మమత, పాకనాటి జ్యోతి, గౌతమ్, సుగుణ, సాతల్లి మణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ తనపై నమ్మకంతో చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వపరంగా అందిస్తున్న సబ్సిడీలను రైతులకు సకాలంలో అందేలా చేస్తూ మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తానని అన్నారు. గ్రామంలో పాలఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు గమనించాలని కోరారు.

## ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు



**బచ్చన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డీ జన్మదిన వేడుకలు మండలఇన్‌చార్జి హరిబాబుగౌడ్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కేక్ కట్ చేశారు ఈ ప్రాంతాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసిన నాయకుడు ప్రతాప్ రెడ్డీ అని అన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్, నీదిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణ రెడ్డీ వెంకటరెడ్డి రెడ్డీ, విద్యనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, పిన్నింటి కావ్య శ్రీ, రవీందర్ రెడ్డి, సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి మరియూ దైరక్టర్లు సర్పంచులు ఇజ్జగిరి రాములు, నల్ల సిద్దినర్సమ్మ మల్లయ్య, బల్ల రవి మరియూ వార్డ్ సభ్యులు పట్టణ అధ్యక్షులు మహాత్మ చారీ నాయకులు మైపాల్ రెడ్డీ అల్వల రమేష్ గుర్రం బాలరాజు, దిద్దిగా రమేష్, జిల్లా సందీప్ అరగొండ విజయ్, యూత్ అధ్యక్షులు హరీష్ రమేష్ రెడ్డీ, హరికృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన అమ్మవార్ల టెండర్ ప్రక్రియ

**తరిగొప్పుల, జనవరి 2 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలపరిధిలోని బొంతగట్టునాగరం, బొత్తలపర్రె గ్రామాల మధ్య శ్రీ ఏడు పోచమ్మల తల్లివద్ద వెలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థానం వద్ద శుక్రవారం జాతర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన టెండర్ ప్రక్రియ పూర్తిచేశారు. అందులో భాగంగా అమ్మవారి మొక్కుబడులకు సంబందించిన కొబ్బరికాయలు విలువ 20,100, బంగారం (బెల్లం)రూ. 51,700, కోళ్లు విలువ రూ. 62,600, మద్యం విలువ రూ. 1,36లక్షలు, గద్దెలమీది కొబ్బరి కుడుకలు విలువ రూ. 11,100 మొత్తం విలువ రూ. 2,81,500గా టెండర్ జరిగిందని జాతర కమిటీ చెర్మెన్ ఎదునూరి చెంద్రయ్య తెలిపారు. కార్యక్రమంలో జాతర వైస్ చైర్మెన్ బానోత్ సోమ్లా నాయక్, డైరెక్టర్లు 5గ్రామాల సర్పంచులు కుర్రె మల్లయ్య యాదవ్, భూక్యా రవినాయక్, సభవత్ అల్పతినాయక్, సుగుణ, బీమ్లానాయక్, కత్తుల కొమురయ్య యాదవ్, మాజి ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## హృతిక్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కావ్య

**చిల్పూర్, జనవరి 2 ప్రభాతవార్త :**



మల్కాపూర్ గ్రామానికి చెందిన హృతిక్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎంపీ కడియం కావ్య శుక్రవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన దుర్ఘటనలో హృతిక్ రెడ్డి మృతిపట్ల ఎంపీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని ఎంపీ భరోసా ఇచ్చారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ హృతిక్ రెడ్డి, మరణం చాలా బాధాకరం అని, విషయం తెలిసిన వెంటనే జర్మనీలోని భారత రాయబార కార్యాలయం, జర్మనీ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## సమ్మక్క సారలమ్మ దేవస్థాన కమిటీచైర్మన్ ఎన్నిక



**చిల్పూర్, జనవరి 2 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం కొండాపూర్ శ్రీపతిపల్లి శ్రీ సమ్మక్క సారలమ్మ దేవస్థాన కమిటిని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కమిటీ చైర్మన్‌గా కొండాపూర్ గ్రామానికి చెందిన పింగళి యోగానంద రెడ్డి, వైస్ చైర్మన్‌గా శ్రీపతిపల్లి గ్రామనికి చెందిన రంగు రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ చైర్మన్ మాట్లాడుతూ అమ్మవార్ల పండుగను మినీ మేడారంగా అంగరంగ వైభవం జరిపిస్తామని వారు తెలిపారు. భక్తులందరికి అందుబాటులో ఉండి అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిపల్లి సర్పంచ్ నీల కరుణాకర్, కొండాపూర్ సర్పంచ్ దేవేందర్ నాయక్, కోశాధికారిగా గుగులోతు రాజు ఎన్నుకున్నట్లు తెలిపారు.

## యూత్ నూతన కమిటీ ఎన్నిక



**తరిగొప్పుల, జనవరి 2 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్‌చర్చ్ తల్లి సంఘంలో స్థానిక సంఘ కాపరి రెవ. డా. సామ్యూల్ కరుణాకర్, సంఘ పెద్దల ఆధ్వర్యంలో నూతన యూత్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడుగా యాటెల్లి శ్రీకాంత్, సెక్రెటరీగా చింతల దాస్, కోశాధికారిగా దామెర ప్రణయ్‌కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువతను చైతన్య పరచడానికి స్వచ్చంద సేవ చేయుటకు యువత ముందుకు రావాలనే ఉద్దేశ్యంతో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సంఘసభ్యులు దామెర థామస్, మైఖేల్, ప్రసాద్, యాటెల్లి ఏసుదాస్, ఖాతా అజయ్‌కుమార్, చింతల ప్రవీణ్ కుమార్, ప్రభాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**నర్మెట, జనవరి 2 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని ఆగపేట గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న లింగంపల్లి సుశీలదాసు కుమారుడు సంపత్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి ఆదేశాలతో సర్పంచ్ డాక్టర్ పగిడిపాటి రాజు మృతుడి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి రూ. ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి లక్ష్మి, విజయప్రతాప్ వార్డు సభ్యులు గౌరబోయిన కళ్యాణి, బుడ్డా సునీత, రాజబోయిన జహంగీర్, నాయకులు వల్లంపట్ల పెద్ద వెంకటయ్య, కూకట్ల వెంకటయ్య, బుడ్డ శ్రీను, వల్లంపట్ల ఎల్లయ్య, పగిడిపాటి ఆనందరావు, కందుల మురళి తదితరులు పాల్గొన్నారు.




## జక్కు వీరయ్య సేవలు మరువలేనివి

**-కాటారం గిరిజన గురుకుల ప్రిన్సిపాల్‌లు**

**-వీరయ్య కుటుంబానికి గురుకుల ఉద్యోగుల చేయూత**

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కాటారంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జక్కు వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి సొంత గ్రామం గూడూరులో ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వీరయ్య కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. కాటారం గురుకులంలో గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించారని, ఏ ఉద్యోగికి ఏ సమస్య వచ్చిన స్పందించి ముందుండేవారని గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ అన్నారు. వీరయ్య మృతి బోధనేతర సిబ్బంది, బోధన సిబ్బందికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య కుటుంబానికి గురుకులం ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో కాటారం గురుకులం ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, మాజీ ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ కల్పన, వైస్ ప్రిన్సిపాల్ బలరాం, రజినీకాంత్, గురుకులం పార్ట్ టైం సంఘం జిల్లా అధ్యక్షులు భూక్య రాజు, పిఇటి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, కృష్ణమాచారి, సంతోష్, గోపాలకృష్ణ, నరసింహ ఎస్ రాజు, కోచ్ వెంకటేష్, రాజయ్య, నాన్ టీచింగ్ పక్షాన పెండ్యాల సత్యనారాయణ, అల్లం మల్లయ్య, హట్కర్ రాజు, రాజయ్య, ఖమ్మం నాగయ్య, బాపూజీ ఉన్నారు.

## త్రాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

**-సర్పంచ్ కొండగొర్ల బాపు ఆధ్వర్యంలో నీటి సరఫరా పునరుద్ధరణ**

మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త

మంచినీటి సరఫరా కోసం, మోటారు, విద్యుత్ పరికరంలను మహాముత్తారం సర్పంచ్ కొండగొర్ల బాపుప్రారంభించారు. మహా ముత్తారం మండలకేంద్రంలోని 4వ వార్డు, 5వ వార్డుకు మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ మోటార్, స్టార్టర్ చెడిపోవడంతో, మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కొండగొర్ల బాపు కొత్త మోటార్, కరెంటు స్టార్టర్‌ను బిగించి మంచినీటికి అంతరాయం కలగకుండా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామినేని పూజిత-కృష్ణంరాజు, వార్డు సభ్యులు బచ్చల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్న కాళేశ్వరం భూసేకరణపై ధన్వాడలో గ్రామసభ

**-కాలువల నిర్మాణానికి రైతుల సమ్మతి దిశగా అడుగులు**

**-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్, తహశీల్దార్ నాగరాజు**

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం చిన్న కాళేశ్వరం భూసేకరణపై గ్రామసభను నిర్వహించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఆదివారంపేట సిస్టర్న్ నుండి డిస్ట్రిబ్యూటరీలు(పంపిణీ కాలువలు), మైనర్ కాలువల తవ్వకం కోసం అవసరమైన భూమిని సేకరించే అంశంపై సమావేశంలో చర్చించారు. గ్రామసభకు ధన్వాడ క్లస్టర్ పరిధిలోని ధన్వాడ,



రేగులగూడెం గ్రామాలకు చెందిన రైతులు భారీగా హాజరయ్యారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎస్‌డీసీ) రమేష్‌తో పాటు కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు పాల్గొని, ప్రాజెక్టు ప్రాముఖ్యతను, కాలువల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. భూమిని కోల్పోతున్న రైతులకు అందే పరిహారం, ఇతర సాంకేతిక అంశాలపై సిబ్బందితో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. శాంతి భద్రతల దృష్ట్యా కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించగా, భూసేకరణ ప్రక్రియలో కీలకమైన గిర్దావర్, సర్వేయర్ వినయ్, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ భూములు కోల్పోతున్న రైతులు వారి సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాగునీటి అవసరాల దృష్ట్యా ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. భూసేకరణ ప్రక్రియలో తదుపరి చర్యలు నిబంధనల ప్రకారం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఇరిగేషన్ ఏఈ వెంకన్న, సర్వేయర్ వినయ్, గిర్దావర్ వెంకన్న, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి వెలుగులు

**-ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ కొండగొర్ల బాపు**

మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయిర్ ద్వారా త్రాగు నీళ్ల అందించేందుకు ఆర్వోప్లాంట్ ప్రారంభించడం జరిగింది. ఇట్టి ప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ కొండగొర్ల బాపు మాట్లాడుతూ..విద్యార్థులకు మంచినీరు అందించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకొని శారీరక దృఢత్వాన్ని పెంచుకొని మానసికంగా సిద్ధంఐ చదువుపై దృష్టిని సారించవచ్చని అన్నారు. తహసిల్దార్ దండు శ్రీనివాస్ మాట్లాడుతూ..పాఠశాలకు ఆర్వోప్లాంట్ ను అందజేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అభివృద్ధి అధికారి నిశాంత్ మాట్లాడుతూ..పాఠశాలల్లో పరిశుద్ధమైన త్రాగునీరు అందించేందుకు చేసిన ప్రయత్నమే చాలా గొప్పదని, కెంట్ అందించిన వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.సురేందర్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గంట్ల దేవేందర్ రెడ్డి, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ రాజమల్లు గౌడ్, కాంగ్రెస్ నాయకులు లింగమళ్ళ దుర్గయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శైలజ, ఉప సర్పంచ్ రాంనేని పూజిత-కృష్ణంరాజు, వార్డు సభ్యులు నాగిడి మాంతక్క, బచ్చల లక్ష్మణ్, స్థానిక సీనియర్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్, హట్కర్ దేవ్‌సింగ్, జాటోత్ రాంసింగ్, భూక్య మంజుల, రఘుపతి రెడ్డి, మధుకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## బోర్లగూడెంలో 16 వీధి లైట్ల ఏర్పాటు

**-ఆగ్రో ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ అజ్మీరా ధరం సింగ్**

మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త



మహాము త్తారం మండలం బోర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆగ్రో ఫౌండేషన్ సహకారంతో 16 వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు బోర్ల గూడెం గ్రామ సర్పంచ్ అజ్మీరా ధరం సింగ్ తెలిపారు. హనుమాన్ నగర్, నాయకపోడ్ కాలనీ, హనుమాన్ టెంపుల్, బాలాజీ టెంపుల్, మెయిన్ రోడ్, గాజరాంపల్లి, సోలార్ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేసినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పక్షాన ఆగ్రో ఫౌండేషన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఫౌండేషన్ డైరెక్టర్ శంకర్, కాటారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గంట కొండారెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ముదురుకోళ్ల రవి, ఆగ్రో ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ బోర్ల గూడెం చైర్మన్ జాగరి మల్లేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మహముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కోనంపేట గ్రామకమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిడం పైడి తండ్రి చిడం రామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా కోనంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు చిడం వెంకటేష్, ప్రధానకార్యదర్శి ఇష్టం మురళి, గౌరవ అధ్యక్షులు, కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుడు రామయ్య యొక్క చిత్ర పటానికి పూలమాలను సమర్పించి, నిరుపేదలైన వారి కుటుంబ సభ్యులకు గ్రామ కమిటీ, గ్రామ ప్రజల సహాయంతో 50కిలోల బియ్యం, 15 కిలోల వంట నూనె, ఇతర గృహ అవసరాలకు సంబంధించిన సరుకులను సహాయంగా అందించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ముఖ్యసలహాదారులు మడప సమ్మయ్య, పోచయ్య, చిడం సమ్మయ్య, సత్యం, చాప రాజు, తడండ్ల కృష్ణమూర్తి, గావిడి మల్లయ్య, డైనమిక్ యూత్ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కష్టకాలంలో గ్రామ కమిటీ అందించిన సహాయానికి మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తు గ్రామాభివృద్ధికి పాటు పడాలని గ్రామకమిటీని వార్డు సభ్యులు చిడం మౌనిక, గ్రామ ప్రజలు అభినందించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**-ఆర్థిక సహాయం అందజేత**

మల్హర్‌రావు, జనవరి 2, ప్రభాతవార్త

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొత్తపల్లి సుమన్ కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు అజ్మీరా బాలాజీ నాయక్, నూతన సర్పంచ్ అజ్మీరా సారక్క, వార్డు సభ్యులతో కలిసి శుక్రవారం పరమర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసి అన్నివిధాలుగా కుటుంబానికి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ బానోతు రాజేదర్, వార్డు సభ్యులు అజ్మీరా రాజు(పర్స్), అజ్మీరా రాజు, కొత్తపల్లి తిరుమల-రణధీర్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీర శంకర్, యూత్ అధ్యక్షులు అడ్వాల రాజు, నాయకులు బానోతు సమ్మయ్య, ఇప్ప కృష్ణకర్, అజ్మీరా రాజు, అజ్మీరా బాలకిషన్, అజ్మీరా తిరుపతి, నాంపల్లి సురేష్, ఇప్ప దేవేందర్, బానోత్ శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రహదారిని ఆక్రమించారని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన వృద్ధుడు

**పురుగుల మందు డబ్బాతో తండ్రి కూతురు చెల్లె నిరసన**

**-ఎస్సై జోక్యంతో శాంతించిన బాధితుడు**

**-నాలుగు గంటల ఉత్కంఠకు తెర**

నల్లబెల్లి,జనవరి 2, ప్రభాతవార్త

తన ఇంటి సమీపంలో ఉన్న రాధారిని ఆక్రమించుకొని నడవడానికి సైతం వీలు లేకుండా చేసి ఇంటి నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో బాధిత వృద్ధుడు ఆయన కూతురు, చెల్లెలు, గ్రామంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి పురుగుల మందు చేత భూమి ఆత్మహత్య ప్రయత్నం చేస్తూ నిరసన నిరసన తెలిపిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వృద్ధ బాధితుని కథనం ప్రకారం రుద్రగూడెం గ్రామానికి చెందిన గంగారపు లింగయ్య పూర్వం నుండి ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఎస్సీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని ఇదే గ్రామానికి చెందిన ఎలకపల్లి రాజు (చింటూ ) అనే వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం ఆక్రమించుకోవడమే కాక ఇంటి ముందు రేకుల షెడ్డు చేసే ప్రయత్నం చేయడంతో దీనిపై సంబంధిత రెవిన్యూ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బాధిత వృద్ధుడు ఆవేదన వ్యక్తం



చేశాడు. గత రెండు సంవత్సరాల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేస్తే అప్పటి ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్న వ్యక్తిని మందలించినప్పటికీ మార్పు రాకపోవడంతో మళ్లీ తాసిల్దార్ కార్యాలయానికి ఎంపీడీవో కార్యాలయానికి చెప్పులు అడిగేలా తిరిగిన తన సమస్య పరిష్కారం కాకపోవడంతో అసహనానికి గురైన గంగారపు లింగయ్య అనే వృద్ధుడు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి పురుగుల మందుచేతపుని ఆత్మహత్యయత్నానికి పాల్పడేందుకు ప్రయత్నించాడు. ఈ వృద్ధుని వెంట ఆయన కూతురు విప్లవ. చెల్లెలు మేకల విజయ లు సైతం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వాటర్ ట్యాంకి ఎక్కారు ఈ తంతు సుమారు నాలుగు గంటలకు కొనసాగింది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై వి గోవర్ధన్ సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతోపాటు బాధితులతో న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన



బాధితులు ముందుగా ఒప్పుకోలేదు. అనంతరం సంబంధిత రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడించి రెండు రోజుల్లోగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో వృద్ధ బాధితుడు గంగారపు లింగయ్య తోపాటు తన కూతురు చెల్లెలు శాంతించి వాటర్ ట్యాంక్ పైనుండి కిందికి దిగారు. వీరిని కిందికి దించేందుకు ఎస్సై గోవర్ధన్ నర్సంపేట ఫైర్ సిబ్బందితోపాటు స్థానిక పోలీస్ సిబ్బంది సిబ్బందితోపాటు గ్రామ పాలన అధికారి సదానందం ప్రయత్నం చేసి మొత్తానికి వారిని కిందికి దించారు. అనంతరం బాధిత వృద్ధ కుటుంబం మాట్లాడుతూ మాకు ఉన్నతాధికారులు చెప్పిన విధంగా రెండు రోజుల్లో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఆ వృద్ధ కుటుంబాన్ని శాంతింప చేసిన ఎస్ఐ వారిని క్షేమంగా ఇంటికి సాగనంపారు. ఈ సంఘటన మండలంలోని పలు గ్రామాలకు దావనంలో వ్యాపించడంతో సంఘటన స్థలానికి వందలాదిమంది జనం చేరుకొని గుమిగూడారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

## -మాజీ ఎంపీపీ గట్టిగా అజయ్ కుమార్

నెక్కొండ, జనవరి 2, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటలో సభ నిర్వహించి 3,500 ఇళ్లు త్వరలో ఇస్తామని ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇచ్చారని ఆరోపించారు. ఆ హామీలను ఆయుధంగా చేసుకుని ఎమ్మెల్యే మాధవ రెడ్డి గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రతి ఊరికి 30 ఇళ్లు ఇస్తామని, కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థులకు ఓటేస్తేనే ఇల్లు వస్తుందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఆ హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు



చేయలేక పోయిందని అన్నారు. వెంటనే హామీలను నెరవేర్చాలని, పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు ఆలస్యం లేకుండా అందజేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాటలకు ప్రజలు నమ్మకం లేకపోవడంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రినే ఎన్నికల ప్రచారానికి దింపారని, అయినా నియోజకవర్గంలోని మండల కేంద్రాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం ప్రజల తీర్పేనని స్పష్టం చేశారు. సాంక్షన్ లేని ఇళ్లను కూడా హామీలుగా ప్రకటించి ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. వారం రోజులలోగా ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతులు యూరియా కోసం క్యూలలో నిలబడుతూనే ఉన్నారని, నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవు, మాజీ ఎంపీపీ రమేష్, తాటిపల్లి శివకుమార్, బొల్లెబోయిన విరస్వామి, ధోనికేనా సారంగపాని, కారింగుల సురేష్, ఈదునూరి వెంకన్న, మాదాసు రవి, మాజీ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, రేగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు అధైర్యపడవద్దు

**-ప్రతి రైతుకు అందేవిధంగా చేస్తాం**

**-భూమి ఉన్న వ్యవసాయదారునికి అందిస్తాం**

**-లైన్‌లో నిలబడి తీసుకోవాలి**

దుగ్గొండి,జనవరి 2,ప్రభాతవార్త


రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి శ్యాం అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సంఘం



ఆధ్వర్యంలో యూరియా బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సాగుచేసే రైతులు భూమి ఉన్న ప్రతిరైతుకు యూరియాను అందేవిధంగా చేస్తామన్నారు. క్రమపద్ధలో ఉండి యూరియా తీసుకోవాలన్నారు. మండలంలోని 2664 బస్తాలు 120మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. మందపల్లి 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు, తొగర్రాయి 444 20 మెట్రిక్ టన్నులు, తిమ్మంపేట 444 20 మెట్రిక్ టన్నులు, మహ్మదాపురం 444 20మెట్రిక్ టన్నులు, వెంకటాపురం 444 20, దుగ్గొండి 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు హనుమంతు, రాజేష్, విజయ్‌కుమార్, సిబ్బంది ఓంకార్, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బిక్కాజిపల్లి సర్పంచ్

దుగ్గొండి,జనవరి 2,ప్రభాతవార్త



ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిక్కాజిపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన బండారి రమేష్ శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. అనంతరం అభినందనలు తెలిపారు. కాగా మండల బిసి సంఘం జేఏసీ కన్వీనర్ బండారి ప్రకాష్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నల్లబెల్లి, జనవరి 2, ప్రభాతవార్త

మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన ఏరుకొండ చిరంజీవి తండ్రి సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో చిరంజీవి బాల్యమిత్రులు శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు పప్పు విజయ్ కుమార్ రాజు నరేష్ నాగరాజు కిరణ్ కుమార్ విజయ్ కుమార్ మేకల వెంకటేష్ శంకర్ రాజు తదితరులున్నారు.

# అన్నదాతకు తప్పని యూరియా కష్టాలు

**-వేకువ జాము నుండే క్యూ లైన్ లో రైతులు**

**-రైతులను పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆవేదన**







నల్లబెల్లి,జనవరి 2, ప్రభాతవార్త

అన్నదాతలకు అటు వానకాలం ఇప్పుడు యాసంగి పంటకు సైతం యూరియా కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద చోటుచేసుకుంది. మండల కేంద్రానికి యూరియా బస్తాల లోడ్ లు వచ్చాయని తెలుసుకున్న రైతులు మంచు వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా శుక్రవారం వేకువజామునుండే క్యూ లైన్ లో నిలబడడం ఏకాక వారు చెప్పులను సైతం లైన్లో పెట్టారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంటలు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదురవుతుంటే మరోపక్క సాగుకు అవసరమయ్యే యూరియా బస్తాలు ప్రభుత్వం అందుబాటులో ఉంచకుండా కొర్రీలు పెడుతూ తమకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ పక్క ప్రభుత్వం యూరియా నిల్వలు సాగుకు సరిపోయే విధంగా నిల్వలు ఉన్నాయని పేర్కొంటున్నప్పటికీ ఆ మాటలు నీటి మూటలుగా మారాయని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి బన్న రజిత రైతు వేదిక వద్దకు చేరుకొని రైలు రైతులతో మాట్లాడి ఏ గ్రామాలకు సంబంధించిన క్లస్టర్లలో రైతులకు అందుబాటులో యూరియా ఉండే విధంగా ఏర్పాటు చేసి అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతన్నలు శాంతించి ఎవరికి గ్రామాలకు వారు వెళ్లారు. ఈ రైతు వేదిక వద్ద సుమారు 400 మంది రైతులు క్యూ లైన్ లో యూరియా కోసం వేకువజామునుండే వేచి ఉన్నారు.

## ట్రాఫిక్ మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి.
మేడారం జాతర ను విజయవంతం చేయాలనీ సూచన.
మేడారం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని ఆదేశాలు.







**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతర ను సమర్థవంతంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ అధికారుల సమీక్ష సమావేశం సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈనెల 28 నుండి 31 వరకు జరిగే మహా జాతర సుమారు కోటిన్నర మంది పైగా భక్తులు హాజరవుతారని అన్నారు.దానికనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తారని వారికి దర్శనం సాఫీగా జరిగేలా తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత జాతరలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఆయా జోన్ లలో, సెక్టార్ లలో తిరిగి పని చేయాలని సూచించారు. జాతరకు ఎంత సిబ్బంది అవసరమైతే అంత మందిని తీసుకోవాలని, ప్రజల కోసం కలిపి ఏర్పాటు చేసే బందోబస్తుకు వెనకాడొద్దని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచన చేశారు.ఎట్టి పరిస్థితులను ట్రాఫిక్ జామ్ కాకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చి వెళ్లే వాహనాల దారి మళ్లింపు విషయమై ముందస్తు ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు.మేడారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి ఆరా తీసి, త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రామగుండం సిపి అంబర్ కిషోర్జా ఐపిఎస్, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఐపిఎస్, మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరిష్ పి ఐపిఎస్, భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ ఐపీఎస్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్ ఐపిఎస్, అడిషనల్ ఎస్పీలు, ఏఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యలను పరిష్కరించే "విద్యుత్ అధికారుల పొలం బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఆనందం తెలిపారు.పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 308 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు.ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు.152 వంగిన స్తంభాలను సరిచేశామని ,148 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 188 మధ్య స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు.ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ కాకుండా ఉండేందుకు సరైన ఎర్తింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

### రైతులకు పాటించవలసిన సూచనలు.

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల మోటార్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండటమే కాకుండా నీళ్ల ఒత్తిడి మెరుగ్గా ఉంటుంది. ప్రమాద రహిత సర్కిల్గా తీర్చిదిద్దేందుకు "జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" చేపట్టినట్లు వెల్లడించారు. భద్రతా అధికారులు: సర్కిల్లోని డి.ఈ (టెక్నికల్) అధికారులను ప్రత్యేకంగా రక్షణ అధికారులుగా నియమించి, రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న 25 ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచాము.

### లైన్ల భద్రత:

ప్రమాదకరంగా ఉన్న డబల్ ఫీడింగ్, లోలెవెల్ లైన్ క్రాసింగ్లను సరిచేస్తున్నాము. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 87 మార్పులు చేశామని చెప్పారు.

### 9.1 మీటర్ల స్తంభాలు:

హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట, తక్కువ ఎత్తులో ఉన్న లైన్ల స్థానంలో కొత్తగా 9.1 మీటర్ల ఎత్తున్న స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

### రైతులకు సూచనలు :

రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పనులను స్వంతంగా చేయకూడదని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని కోరారు. రైతులకు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తినా వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని. ఎస్ఈ సదానందం తెలిపారు.

## మేడారంలో వైద్య సేవలకు వైద్యుల బృందం సిద్ధం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

సమ్మక్క సారలమ్మ మహా జాతర ఈనెల 28 నుండి 31 వరకు అత్యంత ఘనంగా జరగనున్న సంగతి తెలిసిందే.ఈ క్రమంలో సమ్మక్క సారలమ్మ మహా జాతరకి వచ్చే లక్షలాదిమంది భక్తులకు స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు అందించడానికి శుక్రవారం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిలు ,జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంజీఎం సూపర్నెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన,సమావేశంలో సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తజనులకు వైద్య సేవలలో ఇబ్బందులు కలగకుండా,మెరుగైన నాణ్యతతో కూడిన వైద్య సేవలను,స్పెషలిస్ట్ డాక్టర్లతో మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్ణయించడం జరిగింది. ములుగు జిల్లాకు దగ్గరగా ఉన్న ములుగు, నర్సంపేట, భూపాలపల్లి మెడికల్ కాలేజి, అన్ని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్లను జాతరలో వైద్య సేవల కొరకు డిప్యూటేషన్ ద్వారా తీసుకోవాలని నిర్ణయించారు.వీరితో పాటు అన్ని ఉమ్మడి జిల్లాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పరిధిలో పనిచేస్తున్న వైద్యాధికారులను ,సూపర్వైజర్లను, స్టాఫ్ నర్స్ లను,ఆరోగ్య కార్యకర్తలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని, ఈసీజీ టెక్నీషియన్లను, ఎంఎన్ఓ ఎంజీఎం హాస్పిటల్ ,గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు, ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి తీసుకోవాలని నిర్ణయించారు.మేడారం జాతర లో ఫస్ట్ రిఫరల్ సెంటర్ గా 50 పడకలతో ములుగు గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు సెకండరీ లెవెల్ వైద్య సేవల కొరకు 20 పడకలతో ప్రత్యేక వార్డును, టేరిటరి వైద్య సేవలు ఎంజీఎం హాస్పిటల్ లో నిర్వహించాలని సమన్వయ కమిటీలో చర్చించారు. జాతరకు సరిపడా మానవ వనరులను, మందులను, పరికరాలను సమకూర్చుకొని, మెడికల్ ఎడ్యుకేషన్ వైద్య విధాన పరిషత్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి వైద్య ఆరోగ్యశాఖను భక్తుల సేవలలో ముందు వరుసలలో నిలుపాలని సమన్వయ సమావేశం కోరింది. ఈ సమావేశంలో ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సాంబశివరావు డాక్టర్ అప్పయ్య డాక్టర్ గోపాల్ రావు డాక్టర్ మధుసూదన్ డాక్టర్ రవి రాజ్, డాక్టర్ మల్లికార్జున్, జనగాం సూపర్నెంట్ డాక్టర్ గోపాలరావు, డాక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ కొత్తగూడెం డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ నరేందర్ ,డాక్టర్ లక్ష్మీదేవి, డాక్టర్ మురళి, డాక్టర్ మధుకర్ యాదవ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డెమో అశోక్ రెడ్డి ,ప్రసాద్, సంపత్ ప్రభాకర్, అంజద్ అలీ, నాగరాజు సదానందం మొదలగువారు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

వి.సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనగా ప్రతి రైతుకి ఒక గుర్తింపు నెంబరు కేటాయించుటకు నిర్ణయించినదని,దీనికిగాను పట్టాదారు పాసుబుక్కున ప్రతి ఒక్క రైతు తమ సమీప మీసేవ కేంద్రంలో గాని లేదా వ్యవసాయ విస్తీర్ణ అధికారిని గాని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా యాసంగి పంటలకు సంబంధించి ములుగు జిల్లాకు కావలసినటువంటి యూరియా సరఫరా చేయుటకు ప్రభుత్వపరంగా వ్యవసాయ శాఖ పరంగా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.

## మెట్పల్లి మాల సంఘం నూతన అధ్యక్షుల ఎన్నిక

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్పల్లి పట్టణంలో గల ఇంద్రనగర్ మాల సంఘం లో ప్రతి సంవత్సరం నిర్వహించే అధ్యక్షుల ఎన్నికలో భాగంగా..ఒకటో సంఘం అధ్యక్షునిగా నిరటి చిన్న నరసయ్య,రెండవ సంఘం అధ్యక్షునిగా మేకల ఉపేందర్,మూడో సంఘం అధ్యక్షునిగా భూరం లక్ష్మణ్ ను శుక్రవారం కుల సంఘంలోని సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మమ్మల్ని ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ సంఘ నియమా నిబంధనలకు కట్టుబడి ఉండి సమిష్టి కృషితో సమస్యలపై దృష్టి సవరిస్తూ ఏ నిర్ణయం తీసుకున్న కుల సభ్యులకు సమాచారంతోనే నిర్ణయాలు తీసుకుంటామని నూతన అధ్యక్షులు హామీ ఇచ్చారు. ఎన్నికైన అధ్యక్షులకు సంఘ సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ

మెట్పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని కోనరావుపేట గ్రామ అంగన్వాడీ1,2,3 కేంద్రాలలో శుక్రవారం సర్పంచ్ మారు గంగారెడ్డి పౌష్టికాహారం పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు సీమంతలు పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాసన పౌష్టికా హారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ జక్కని పరందాములు,వార్డు సభ్యులు మమత,సాయిలు, పంచా యతీ కార్యదర్శి రాణ ప్రతాప్, ఏఎన్ఎమ్ సరోజా, కారోబార్ శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు రమాదేవి,సుజాత,స్వప్న, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్ ప్రభాతవార్త

మల్లాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉప సర్పంచ్ల సమస్యల గురించి పోరాడుతానని అన్నారు. ఉపాధ్యక్షులుగా బాలసాని ప్రణయ్, ప్రధాన కార్యదర్శిగా బాణబత్ శ్రీనివాస్, కోశాధికారిగా రొడ్డ హారిక, కార్యదర్శిగా వంగ పోతాయిలు ఎన్నుకున్నారు.

# బాలకార్మిక వ్యవస్థ అనాగరిక చర్య

**మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే వారిని ఉపేక్షించేది లేదు.**

**కిషోర్ కుమార్,డిఎస్పి ములుగు,ఆపరేషన్ స్మైల్ XII**

**ములుగు జిల్లా ఇంచార్జ్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** శుక్రవారం మేడారం లోని హరిత హోటల్ సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో "ఆపరేషన్ స్మైల్ XII' సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కిషోర్ కుమార్ ఆపరేషన్ స్మైల్ శ్రీ॥ ములుగు జిల్లా ఇంచార్జ్, ములుగు డిఎస్పి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ ఓ అనాగరిక చర్య అని, మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే వారిని ఉపేక్షించేది లేదన్నారు.ఆపరేషన్ స్మైల్ అనేది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప కార్యక్రమం అని అన్నారు. సరైన సహకారం లేక చాలా మంది పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్లలేక పోతున్నారు. ముఖ్యంగా పిల్లలు చదువుకుంటే వాళ్ల భవిష్యత్తు తరతరాలు ఉన్నతంగా ఉంటాయని, కావున ప్రభుత్వ యంత్రాంగంగా ఎంతోమంది పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దే గొప్ప అవకాశం మనకి వచ్చినందున దానిని సరిగా నిర్వర్తించాలని అన్నారు. మేడారం జాతరకు దేశంలోని ఎన్నో ప్రాంతాలనుండి వివిధ వృత్తుల వాళ్ళు ఇక్కడకు వచ్చి పనులు చేస్తారని, ముఖ్యంగా భిక్షాటన చేసేవాళ్ళు వస్తారని అందులో పిల్లలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున జాతరపై ఎక్కువగా దానిపై దృష్టి సారించి అందరూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. పిల్లలను పనిలో పెట్టుకున్నవారు ఎవ్వరైనా ఉపేక్షించేది లేదని, తప్పకుండా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.అనంతరం బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ కె.వసుధ మాట్లా డుతూ బాల్యం అనేది ఎంతో అమూల్యమైన దశ అని మనిషి భవిష్యత్తుని నిర్ణయించేది బాల్యమే అని అన్నారు. తన బాల్యం ఎంత చక్కగా సాగితే మనిషి భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందని అన్నారు. ఈ రోజుల్లో కూడా ఇంకా మైనర్ పిల్లలను పనిలో పెట్టుకోవడం బాధాకరం అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని అన్నారు. ఇటుకబట్టీలు, భవన నిర్మాణ రంగం, మిర్చి తోటల్లో ఎవరైనా బాల కార్మికులు ఉన్నట్లయితే వారిని గుర్తించి వారంతా తిరిగి చదువుకునేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఈ విషయం పై చాటింపు కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి అని అన్నారు. ఆపరేషన్ స్మైల్ XII। లో భాగస్వాములైన సిబ్బందికి బాలల సంక్షేమ సమితి నుండి సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు.అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి మాట్లాడుతూ సమాజంలో అత్యంత సున్నితమైన దశ బాల్యం అని అన్నారు. అలాంటి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని అన్నారు. మైనర్ పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.అనంతరం ఎఎల్ఓ వినోద మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది మైనర్ పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపై కేసు చేయాలంటే తప్పనిసరిగా పిల్లలు పనిలో ఉన్న ఆధారాలు సేకరించాలని అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 1518 సం.ల లోపు పిల్లలు ప్రమాదకరమైన పనిలో ఉన్నట్లయితే తప్పనిసరిగా వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ శ్రీ॥ లో భాగంగా సంరక్షించిన పిల్లల వివరాలను వర్గాల వారీగా వివరించారు, బాలల పరిరక్షణ విభాగము మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది క్షేత్ర స్థాయి రెస్క్యూ లలో లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు డా. .మధు, ములుగు ఎస్సై ఇమ్మాన్యుయేల్,కానిస్టేబుళ్లు, ప్రొటెక్షన్ ఆఫీసర్లు యన్. హరికృష్ణ, సంజీవ, సిబ్బంది జ్యోతి, సుమన్, రాజు, నరేష్, సదయ్య, సిహెచ్ఎల్ సిబ్బంది రజిని, విక్రమ్, గీత, చంటి మరియు జిల్లాలోని డి. సి. ఆర్. బి. విభాగం, వివిధ మండలాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అందరికీ ఆదర్శమూర్తి చింత రాములమ్మ

**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మనందరికీ ఆదర్శమూర్తిగా చింత రాములమ్మ నిలిచారని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్నారు. శుక్రవారం మండలంలోని కర్లపెల్లి గ్రామం లో ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుచింత.క్రాంతి అమ్మమ్మ చింత.రాములమ్మ దశదిన కార్యక్రమంలో సూర్య పాల్గొని నివాళులు అర్పించారు. చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు. అనంతరం సూర్య మాట్లాడుతూ రాములమ్మ జీవిత విశేషాలను కొనియాడారు. మండల అధ్యక్షులు,మండల నాయకులు,జిల్లా నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,సర్పంచ్ లు,మహిళా సోదరీమణులు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.హాజరైన బీఆర్ఎస్ నాయకులు చింతా రాములమ్మ దశదిన కార్యక్రమానికి మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. వీరిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహా నాయక్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కపై ఆరోపణలు అర్ధరాహితం

**ఒకసారి మేడారం వెళ్లి అభివృద్ధిని చుడండి.**

**గుమ్మడి సోమయ్య.**



**మంగపేట జనవరి2, ప్రభాత వార్త.** తెలంగాణ కుంభమేల ను చరిత్రలో నిలిచే విధంగా పర్యవేక్షణ చేస్తున్న మంత్రి సీతక్క కమిషన్ ల కోసం కక్కుర్తి పడ్డారు కనుక నే బీ ఆర్ఎస్ ను గద్దె దింపిన ప్రజలు అయినా అబద్దాల విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య విమర్శించారు. శుక్రవారం రోజున కొన్ని ప్రింట్ మీడియా వేదిక లలో బీఆర్ఎస్ నాయకురాలు జ్యోతి అక్క మాట్లాడిన మాటలు ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నాం అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేలగా ప్రసిద్ధి గాంచిన మేడారం జాతర ను చరిత్ర లో నిలిచిపోయే విధంగా ప్రజా ప్రభుత్వం రూపాయలు 220 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో జాతర పనులను రాష్ట్ర మంత్రి సీతక్క పర్యవేక్షణ లో ఎక్కడ కుడా అవినీతి జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం తో నిత్యం పర్యవేక్షణ చేస్తూ అధికారులతో సమన్వయము చేస్తూ పనులను చేపిస్తుంటే, కొందరు నాయకులు అభివృద్ధినీ చూసి ఓర్వలేక అర్ధరహితంగా మాట్లాడటం బాధాకరం మీ ప్రభుత్వం లో కమిషన్ ల కోసం కక్కుర్తి పడి వ్యవస్థ ను నాశనం చేశారు కనుకనే బీఆర్ఎస్ ప్రభుత్వం ను గద్దె దింపి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు అనేది మరిచిపోయరా ఇటీవలే జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో 152 స్థానాలకు ఎన్నికలు జరగగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 124 స్థానాలలో గెలుపొందారూ కేవలం 28 స్థానాలలో బీఆర్ ఎస్ గెల్చింది అంటే మీరు చెప్పినట్టుగా చిల్లర కామెంట్స్ చేస్తే జనం నమ్మరు జోతమ్మ జనం లో నిత్యం ఉండే నాయకురాలు మా సీతక్క గారు ప్రజా ప్రభుత్వం చేస్తున్నావ్ అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజా సంక్షేమ కోసం పని చేసేది ప్రజా ప్రభుత్వం అని, అదేవిధంగా మీరు చెప్పినట్లు నాసిరకంగా పనులు చేసింది కమిషన్ ల కోసం కక్కుర్తి పడింది మీ ప్రభుత్వం లో అని ప్రజలకు తెలుసనీ వివరించారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత ఎంతో అవసరం

**రూ. 88,354 రికవరీ చేయాలి**

**సామాజిక తనిఖీ ప్రజావేదికలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది పని చేయాలని డిఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఎంపీడీవో రాజు . అధ్యక్షతన జరిగింది. మండలంలో 202425 ఆర్థిక సంవత్సరానికి గాను 373 పనులు చేయగా నాలుగు కోట్ల నలభై ఒక్క లక్షలు కూలీల పేరుమీద, 23 లక్షల 20వేల రూపాయలు మెటీరియల్ పేరు మీద గ్రామ పంచాయతీలకు చెల్లించారని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా 30 పనులకు గాను రెండు కోట్ల 38 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ కాంట్రాక్టర్లకు చెల్లించారని డి ఆర్ టి ఓ శ్రీనివాసు తెలిపారు. ఈపనులపై 16వ విడత సామాజిక తనిఖీ గత నెల 22వ తారీకు నుంచి 31 వ తారీఖు వరకు 23 గ్రామపంచాయతీలో తనిఖీ బృందం పనులను పర్యవేక్షించి గ్రామస్తులను వేతనాల వివరాలు అందినవా లేదా అన్న విషయాలపై పూర్తి తనిఖీ చేసి అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించామని పేర్కొన్నారు.. మండల కేంద్రంలో జరిగిన ప్రజా వేదికలో వీటిపై మరోసారి చర్చ జరిగింది. సామాజిక తనిఖీ బృందాలు గుర్తించిన పనులలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి 88,354/ రూపాయలు రికవరీ చేయాల్సిందిగా శ్రీనివాస్ ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ , ఎంపీడీవో మూడు రాజు, క్వాలిటీ కంట్రోల్ ధరమ్ సింగ్,అంబుడ్స్ పర్సన్ బానోతు రాజు ,విజిలెన్స్ భవిసింగ్, సోషల్ ఆడిట్ ఎస్టిఎం అజయ్, ఎస్ఆర్పి రంజిత్ , మల్లంపల్లి మండల ఏపీవో నారగోని సునీత ,స్థానిక వెంకటాపూర్ ఏపీవో మాలోత్ రాజు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సురేష్ వివిధ గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కాపాడాలి

**బానోత్ సీతారాం నాయక్ లక్నవరం పంచాయతీ సర్పంచ్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** శుక్రవారం నాడు పసర పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ. తాజుద్దీన్ నిరంతరం ప్రజల మధ్య ఉండి శాంతి భద్రతలను కాపాడాలని, కోరినట్లు లక్నవరం పంచాయతీ నూతన సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ అన్నారు. పసర పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ తాజుద్దీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ, ఎస్. ఐ. తాజుద్దీన్ కు ఇతర మండలాలలో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, వాటిని ఇనుమడింపజేస్తూ అంతకంటే మంచి సేవలను ప్రజలకు అందించి మెప్పు పొందాలని ప్రమోషన్ సాధించాలని ఆశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజశేఖర్, మాజీ టి ఎస్ ఎస్ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు ప్రతాప్ , మల్లేష్ తదితరులు ఉన్నారు.

## ఏడువ బెటాలియన్‌లో ఏ.ఆర్. కు మారిన పోలీస్ సిబ్బందికి సన్మానం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర ప్రతేక పోలీస్ శాఖకు చెందిన 5వ బెటాలియన్లో విధులు నిర్వహిస్తున్న తొమిది మంది పోలీస్ సిబ్బంది, టి జి ఎస్ పి(తెలంగాణ స్టేట్ ప్రతేక పోలీస్) సంస్థ నుండి ఏ ఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) సంస్థకు మార్పు పొందిన సందర్భంగా, వారికి శుక్రవారం గౌరవాభివందనం కార్యక్రమం నిర్వహించబడింది.



ఈ సందర్భంగా 5వ బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం, మార్పు పొందిన పోలీస్ సిబ్బందిని శాలువా మరియు జ్ఞాపిక అందజేసి అభినందించారు. వారు తమ సేవా కాలంలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం ప్రశంసనీయమని కమాండెంట్ తెలిపారు. ఏ ఆర్ సంస్థలోకి మారిన తర్వాత కూడా పోలీస్ సిబ్బంది అదే నిబద్ధతతో, ప్రజల భద్రత కోసం మరింత ఉత్తమ సేవలు అందించాలని కమాండెంట్ సుబ్రమణ్యం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.




## 5 లక్షల విలువగల గుట్కా పట్టివేత

### హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

**జనవరి 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హనుమకొండ టైలర్ స్ట్రీట్ లోని బాలాజీ కిరాణా షాప్ నడుపుతున్న పవన్ అనె ఉపాధ్యాయ తన షాపు గోడౌన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 5 లక్షల విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను హన్మకొండ పోలీసులు స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిషేధిత



పొగాకు ఉత్పత్తులను పట్టుకున్న ఎస్ఐ సతీష్, క్రైమ్ పార్టీ రావుఫ్, అశోక్ లను సీఐ మచ్చ శివకుమార్ అభినందించారు.

## ముల్కనూర్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

### హోటళ్లు, కిరాణా దుకాణాలపై ప్రత్యేక దృష్టి

**భీమదేవరపల్లి: జనవరి 2 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాలు, షాపింగ్ మాళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ఆహార పదార్థాల తయారీ నుంచి విక్రయం వరకు ప్రతి దశలో పరిశుభ్రత పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా బిర్యానీతో పాటు ఇతర మాంసాహార పదార్థాల తయారీలోఅనుమతించని రంగులు, రసాయనాలు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కిరాణా దుకాణాల్లో గడువు ముగిసిన



ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీల్లో భాగంగా పలు హోటళ్ల నుంచి వివిధ రకాల ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, మేయర్

**జనవరి 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం ఉన్న 66 డివిజన్లను జనాభా, విస్తీర్ణం ఆధారంగా పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కి వివరించారు. వరంగల్ నగరం రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, నగర విస్తరణకు అనుగుణంగా పాలనా సౌలభ్యం కోసం డివిజన్ల సంఖ్య పెంపు అవసరమని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని అందజేశారు. కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను రైల్వే శాఖ ద్వారా వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే అధికారులు సర్వే నిర్వహించారని, తదుపరి చర్యలు త్వరితగతిన



చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని ఎమ్మెల్యేలు తెలిపారు. భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి అంశం, ఆలయ అభివృద్ధి పనులతో పాటు మాడ వీధుల నిర్మాణం జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కి వివరించారు. భద్రకాళి అమ్మవారి దర్శనానికి వరంగల్‌కు రావాలని ముఖ్యమంత్రి ని ఆహ్వానించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

**ఐనవోలు,ప్రభాతవార్త**



ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాల యంలో దేవాదాయ ధర్మా దాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు అనిల్ కుమార్ ఆ ధ్వర్యంలో శుక్రవారం హుండీ లెక్కింపు చేపట్టారు.తేదీ 10.10.2025 నుండి 01.01.2026 వరకు 82 రోజులకు గా ను మొత్తం ఆదాయం రూ.1,0 5,53,655లు వచ్చినట్లు ఆ లయ ఈవో కందుల సుధాకర్, తెలిపారు.కాగా హుండీ ద్వారా ఆదాయం రూ. 14,98,808 లురాగా వివిధ అర్జిత సేవ టికెట్ల ద్వారా రూ. 90,54,847ల ఆదాయం సమకూరినట్లు పే ర్కొన్నారు.అలాగే మిశ్రమ వెం డి,బంగారం లభ్యం కాగా సీల్ చేసి తిరిగి హుండీలో వేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ , సర్పంచ్ గడ్డం రఘు వంశీ, ఉప సర్పంచ్ బరిగల భాస్కర్ , కానిస్టేబుల్స్ వెంకట్ రెడ్డి,ర మేష్,యస్మిన్, లక్షీ శ్రీ వెంకటే శ్వర సేవా సమితి మహబూ బాద్ సభ్యులు,అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ అద్దంకి కిరణ్ కుమార్,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**హసన్ పర్తి, జనవరి 2, ప్రభాతవార్త.**



హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్. రవి ని హసన్ పర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలను, తహసిల్దార్ , ఎస్ ఐ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులను కలిసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు వీసం సురేందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు సందరాజు సంతోష్, రామంచ మధుకర్, నునావత్ దేవేందర్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పో రెడ్డి మహేందర్ రెడ్డి , తంగళ్ళపల్లి తిరుపతి ,గరిగరాజు, మట్టెడ భరత్, వివిధ గ్రామాల ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

**కాజిపేట్ జనవరి 02(ప్రభాతవార్త)**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కుమ్మరి గూడెం గ్రామం నందు ఉన్న నార్లగిరి రమేష్ 31/12/2025 వరోజు అదృశ్యం అయ్యాడని నిన్న 01/01/2026 వరోజు దరఖాస్తూ ఇవ్వగా మిస్సింగ్ కేసు నమోదు చేసి కేసు విచారణలో ఉండగా కుమ్మరిగూడెం గ్రామం సమీపంలో ఉన్న వస్కుల.మల్లేష్ వ్యవసాయ బావి వద్ద బట్టలు ఉన్నాయని సమాచారం రావడంతో వెంటనే వెళ్లి బావి వద్ద చూడగా బావిలో నార్లగిరి.రమేష్ శవం కన్పించగా వెంటనే శవమును బయటకు తీసి పంచనామా కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించి మృతుడు చీకటిలో బహిర్భుమికి వెళ్లి ప్రమాదావశాత్తు బావిలో పడి చనిపోయాడు. మృతుని కుమారుడికి ఫిర్యాదు ఆధారంగా శవపంచనామా చేసి శవమును అప్పగించారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**కాజిపేట్ జనవరి 02(ప్రభాతవార్త)**



కాజీపేట్ రహమత్ నగర్ లోని మేధా హైస్కూల్ లో విద్యాసంస్థల ప్రైవేట్ బస్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె.స్వరూప్ రెడ్డి ఆధ్వర్యంలో రహదారి భద్రతపై రవాణాశాఖవారు,స్కూల్ పిల్లలకి అవగాహన కల్పించారు.రోడ్డు మీద ఎలా జాగత్తలు పాటించాలని వెహికిల్ ఇన్స్పెక్టర్,కిషోర్ బాబు,పిల్లలకి వివరించారు.అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉదయ్,విజయశాంతి,శ్రావ్య పిల్లల చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు,మేథ హైస్కూల్ చైర్మెన్,వి.మధుకార్ రెడ్డి, సెక్రటరీ దివ్యశృతి రెడ్డి,స్కూల్ స్టాఫ్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ రామక్రిష్ణ, శ్రీనాద్, నరేందర్ పాల్గొన్నారు

## కాజీపేట ట్రాఫిక్ పోలీస్ రోడ్ భద్రత అవగాహనా కార్యక్రమం

**కాజిపేట్ జనవరి 02(ప్రభాతవార్త)**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సీఐ,పిట్టల.వెంకన్న 31తారీకు డిసెంబర్ 2025 రోజు డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబట్టిన అందరికీ రోడ్ భద్రత అవగాహనా కార్యక్రమం నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమం లో ఎస్సై లు శ్రవణ్ కుమార్,కనకచంద్రంలు పీస్ సిబ్బంది పాల్గొన్నారు

# గీసుగొండలో లక్ష్మీ నరసింహుని తిరునాళ్లు

**కొండ గుహలో స్వయంభూ లక్ష్మీనరసింహుడు**

**గీసుగొండ జాతర ఆధ్యాత్మిక, చారిత్రక విశిష్టత**

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుకొండ గ్రామానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపై, కొండ గుహలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర నేటి నుంచి భక్తిశ్రద్ధలతో జరగనుంది. తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది భక్తులు ఈ జాతరకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. స్థానికుల కథనాల ప్రకారం ఈ క్షేత్రానికి సుమారు 800 సంవత్సరాల చరిత్ర ఉంది. కొండ గర్భంలో సహజ శిలల మధ్య వెలసిన నరసింహస్వామి ఎంతో మహిమ కలవారని భక్తుల విశ్వాసం. కుటుంబ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఉపాధి కోసం భక్తులు ఇక్కడ మొక్కులు చెల్లించుకుంటారు. ఈ ఆలయ ప్రత్యేకత ఏమిటంటే, కొండ గుహలో స్వామివారి దర్శనం కలగడం. గుహలోకి ప్రవేశించగానే భక్తులకు భక్తి, పారావశం కలిగిన అనుభూతి కలుగుతుంది. అలాగే కొండపై ఉన్న రెండు కోనేరులు కూడా ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణ. ఏడాది పొడవునా నీరు ఉండే ఈ కోనేరులను భక్తులు పవిత్రంగా భావిస్తారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన కమిటీ వారు కొండపైకి వెళ్లేందుకు సౌకర్యవంతమైన మెట్లను ఏర్పాటు చేశారు. దీంతో వృద్ధులు, మహిళలు కూడా సులభంగా దర్శనం చేసుకునే వీలుగా మారింది. భక్తులు ఇచ్చే విరాళాల ద్వారానే ఆలయం పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. ఈ క్షేత్రానికి చారిత్రకంగా కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. స్వామి కొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో గతంలో జరిగిన తవ్వకాల సమయంలో "మధ్య శిలాయుగం" నాటి రాతి పనిముట్లు, పురాతన ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. ఆ కాలంలో మనుషులు ఉపయోగించిన రాతి పనిముట్లు, ఆయుధాలు లభించడంతో, ఈ ప్రాంతంలో వేల సంవత్సరాల క్రితమే మానవ జీవనం సాగిందని తెలుస్తోంది. ఈ ఆనవాళ్లు గీసుకొండ ప్రాంతాన్ని కేవలం ఆధ్యాత్మిక క్షేత్రంగానే కాకుండా, ఒక పురాతన మానవీయ ఆవాస ప్రాంతంగా కూడా గుర్తిస్తున్నాయి. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, నీటి వనరులు, సహజ గుహలు, రక్షణ కలిగిన కొండ ప్రాంతాలు ఉండటంతో అప్పటి మనుషులు ఇక్కడ నివసించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అందుకే నేటికీ ఈ కొండ ప్రాంతం ఒక ప్రత్యేక శక్తి కలిగిన జాతర ప్రాంతంగా భావించబడుతోంది. ఈ జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, దీపారాధనలు నిర్వహించనున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆధ్యాత్మిక, చారిత్రక ,ప్రాకృతిక ఆనవాలు కలిగిన ఈ గీసుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ జాతర భక్తుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. భవిష్యత్తులో ఈ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయి ఆధ్యాత్మిక-చారిత్రక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికులు వాపోతున్నారు.




## పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండల విద్యా శాఖ అధికారి ఎస్.రవీందర్ ఆధ్వర్యంలో పీఆర్‌టీయూ 2026 వాల్ క్యాలెండర్ !! టేబుల్ క్యాలెండర్ ను జడ్.పి.హెచ్.ఎస్ మచ్చాపూర్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మార్త శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు బొల్లం రవి , ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లేబర్ క్యాలెండర్ ఆవిష్కరించిన ముక్కెర రామస్వామి

వరంగల్ సిటి జనవరి2 ప్రభాతవార్త



అమాలి కార్మికుల సమక్షంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ఆవిష్కరించారు.వరంగల్ పాత బీట్ బజార్ లో శుక్రవారం నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ లో ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తుంది అన్నారు.29 కార్మిక చట్టాలను కార్మికుల కు ఉరి తాళ్ల గా బిగిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి తీవ్ర అన్యాయం చేస్తుంది అన్నారు.అమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండి సంక్షేమ పథకాలు అమలు కాక కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఈ కొత్త సంవత్సరం లో అయిన ప్రభుత్వాలు 50 సంవత్సరాలు పై బడిన అమాలి కార్మికుల కు పెన్షన్ నెలకు 9000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని రామస్వామి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అమాలి సంఘం నాయకులు ఆడుపా యాదగిరి, దేశిని రవి,బొడ్డు పళ్ళరాజు, మామిడి బిక్షపతి,ముప్పిడి శ్రీను,రమేష్, శ్రీను,కుమార్, శివకుమార్,రాజు,లక్ష్మణ్,శివ, వీరన్న,శ్రీను,సంపత్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.యు.పి.పిటి.జి కాలమానిని ఆవిష్కరించిన వరంగల్ డి.ఇ.ఓ

వరంగల్ సిటి జనవరి2 ప్రభాతవార్త



రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా శాఖ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి బి రంగయ్య నాయుడు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ యు.పి.పియు టి.జి వరంగల్ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి,రాష్ట్ర సహాధ్యక్షులు సొల్లేటి లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి.నజీరుద్దీన్ జిల్లా గౌరవాధ్యక్షులు జక్కం.దామోదర్,రాష్ట్ర ప్రతినిధి రాపాల అశోక్,జిల్లా కోశాధికారి మంద.రవీందర్ గౌరవ సలహాదారు పుల్లూరు కృష్ణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు బి.వినోద లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి.ఈ.ఓ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు ఉన్నతంగా వచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.జిల్లా కార్యవర్గాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ భాష పండితుల అభ్యున్నతి కోసం నిరంతరం పరిశ్రమిస్తున్న ప్రాచీన సంఘం అని రాష్ట్ర ఉపాధ్యాయ పండిత భాషలు బోధించే ఉపాధ్యాయు లంతా సభ్యత్వం తీసుకోవాలని కోరారు.మన సంఘం 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ప్రాచీన సంఘం త్వరలోనే శత వసంతాల కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఈస్ట్ జోన్ క్రికెట్ పోటీలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అనుమకొండ జిల్లా తెలంగాణ స్టేట్ క్రికెటర్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆదేశాలతో ఈస్ట్ జోన్ క్రికెట్ తెలంగాణ గోల్డ్ కప్ పోటీలు శుక్రవారం రోజున కాకతీయ యూనివర్సిటీ మైదానంలో రసవత్తరంగా జరిగాయి. ఈ పోటీలో హన్మకొండ జిల్లా తెలంగాణ గోల్డ్‌కప్‌లో ఫైనల్ కు చేరుకుందని ముఖ్యఅతిథిగా హాజరైన జయచందర్, డాక్టర్ జగన్ రమణమూర్తి, శరత్ చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ క్రికెటర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ హన్మకొండ జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి జైపాల్, మహమ్మద్ అలీముద్దీన్, సమీ అక్మల్, శ్రీనివాస్, విష్ణుదాస్ శశాంక్, నవరసన్ లు పాల్గొన్నారు.



## ఆచార్య సురేష్‌లాల్ కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగాధిపతి సోషల్ సైన్స్, ఆర్ట్స్ డీన్, సిఓడిఈ డైరెక్టర్, పాలకమండలి సభ్యులు, ఆచార్య సురేష్‌లాల్ తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని వెల్స్ యూనివర్సిటీలో ఈనెల 27 నుండి 29 వరకు జరిగిన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 108వ వార్షికోత్సవ సమావేశంలో జాతీయస్థాయిలో జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్రం నుండి తొలివ్యక్తి అయిన సందర్భంగా గిరిజన సంఘ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిటిఎస్ఎఫ్ అధ్యక్షులు మాలోత్ వెంకట్ నాయక్, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ డాక్టర్ గుగులోతు రాజునాయక్, అశ్విన్ రాథోడ్, డాక్టర్ హరిశంకర్, డాక్టర్ వెంకట్, సర్పంచ్ గూగులోత్ రవీందర్, అశోక్, అలోజీ, ఎలేందర్, నాగరాజు, సుధీర్, మహేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మంథని రోడ్‌లో నూతన ఆహార విందు ఏర్పాటు

**-'సువేరాస్' హోటల్‌ను ప్రారంభించిన డిఎస్పీ సూర్యనారాయణ**

కాటారం, జనవరి 2, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని మంథని రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'సువేరాస్' టీ అండ్ టిఫిన్స్ హోటల్‌ను కడారి శేఖర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాటారం డిఎస్పీ ఎ.సూర్యనారాయణ హజరై రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..స్థానిక ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించేలా హోటల్ నిర్వాహకులు కృషి చేయాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో కడారి శేఖర్ మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్, వార్డు సభ్యులు అక్కపాక మల్లయ్య, పసుల మొగిలి, జాడీ రాజేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు కడారి విక్రమ్, కొట్టె శ్రీహరి, విద్యుత్ శాఖ అధికారులు, మోతే రాణి సాంభయ్య, మోతే సాంభయ్య బ్యాండ్, మంత్రి సుధాకర్, నరేష్, కడారి ధనుష్, చేకూర్తి శేఖర్, చీర్ల సమ్మిరెడ్డి, డాక్టర్ కుమార స్వామిచ జయ ఆప్టికల్ డాక్టర్ లింగమూర్తి, జాడీ రమేష్, అంగజాల అశోక్, దొంగిరి చందర్, ఆత్మకూరి కుమార్ యాదవ్, మద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# మా భూములను మాకు ఇప్పించండీ..

**- అధికారులు బాధితులకు న్యాయంచేయాలి**

**- సంబంధంలేని వ్యక్తుల తీరు హాస్యాస్పదం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన సర్వేనంబర్ 10లోగల ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించి అధికారులు చొరవతీసుకోవాలని, గ్రామానికి సంబంధంలేని వ్యక్తులు కూడా ప్రెస్‌మీట్‌లో ఎలాంటి భూమి కబ్జాకాలేదని, నేను కూడా గ్రామానికి చెందిన వాడినేని తెలుపడం హాస్యాస్పదమని బాధిత రైతులు తెలిపారు. శుక్రవారం బాధిత రైతులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముక్కస్వామి, గండి నాగరాజు, మునిగె ఉదయ్ నర్సింహారావు, మంద బాలయ్య, ముక్క వెంకటయ్య, మునిగే ధర్మయ్య, యాసారపు అంజయ్య, కృష్ణంరాజు, కృష్ణ, మందరాజు పాల్గొని మాట్లాడుతూ చౌడారం గ్రామానికిచెందిన సర్వేనంబర్ 10లోని ప్రభుత్వ భూమిని గత ముప్పై ఏళ్లక్రితం భూమిలేని నిరుపేదలకు పంపిణీచేసిన నాటినుంచి కొద్దిరోజులు లబ్ధిదారులు చదునుచేసుకున్నప్పటికీ దానికి



ఆనుకుని ఉన్న పక్కగ్రామమైన చీటకోడూరు గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ దీపక్‌రెడ్డి తాత చౌడారం గ్రామానికిచెందిన ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన భూములను ఆర్థిక స్థితులను ఆసరాచేసుకుని అక్రమంగా భూములను తీసుకుని సాగుచేసుకుంటున్నారని ఆరోపించారు. ఈవిషయమై గత సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా గురువారం దీపక్‌రెడ్డి ఇంటిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దీపక్‌రెడ్డి తల్లి స్వరూపతోపాటు సదరు భూమికి గానీ చౌడారం గ్రామానికి సంబంధంలేని వ్యక్తి మంద రమేష్ మా గ్రామానికిచెందిన ప్రభుత్వ భూములను మందసాయిలు మాతండ్రి పేరు అంటూ మా గ్రామానికిచెందిన యాదవకులానికి చెందిన మందసాయిలు భూమిని అక్రమంగా



దున్నుకొని సొమ్ము చేసుకున్నాడని ఆరోపించారు. అయినా ఇంతవరకు రమేష్‌పై చౌడారం గ్రామానికి సంబంధించి ఎస్సీలు కానీ బీసీలుగానీ ఎలాంటి ఆరోపణలు చేయలేదని, నేడు భూమిని అక్రమంగా ఆక్రమించుకున్న మాజీసర్పంచ్ దీపక్‌రెడ్డి తల్లి స్వరూప నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంద రమేష్ మాట్లాడుతూ భూమి ఎవరూ ఆక్రమించలేదని, భూమిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అనడం.. నేను చౌడారం గ్రామ రైతు అనడం హాస్యాస్పదంగా ఉందని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవచూపి అక్రమంగా వారు స్వాధీనం చేసుకున్న భూమిని బాధితులకు లేదా నిరుపేదలకు భూమి పంపిణీచేయాలని అధికారులను కోరారు.

# యువతకు జాబ్ గ్యారెంటీతో ఉచిత స్కిల్ ట్రైనింగ్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామటౌన్, జనవరి 2 ప్రభాతవార్త :**

జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో లాజిస్టిక్ స్కిల్ కౌన్సిల్, రీడింగ్‌టన్ ఫౌండేషన్ సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి శిక్షణ పూర్తైన అనంతరం వందశాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు



కల్పించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. శిక్షణ తర్వాత ఉద్యోగ అవకాశాలను కల్పించడంపై దృష్టి సారిస్తారని, తద్వారా శిక్షణ పొందిన వారు తక్షణమే ఉద్యోగంలో చేరవచ్చన్నారు. మంచి ఉద్యోగంలో సెటిల్ కావాలని అనుకున్న వాళ్లకి ఇది ఒక సువర్ణ అవకాశమన్నారు. శిక్షణ అనంతరం నెలకు 13వేల నుంచి 18వేల వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమై స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటంతో పాటు భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ డ్రైవ్‌లో 40మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ వసంత, ఏపీడీ నూరోద్దీన్, మౌనిక, లాజిస్టిక్ కౌన్సిలింగ్ ఆఫ్ ఇండియా అండర్ స్కిల్ ఇండియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు



**జనగామటౌన్, జనవరి 2 ప్రభాతవార్త :**

జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లాపార్టీ కార్యకర్తలు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జనగామ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు డా. లక్ష్మీనారాయణ, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమురవెల్లి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓను కలిసిన సర్పంచ్‌లు

**బచ్చన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త :**

బచ్చన్నపేటలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో మమత బాయితోపాటు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామానుజచారిని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు కలిశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మమత బాయికి గ్రామాలలో పేరుకపోయిన సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పోచన్నపేట సర్పంచ్ ఫిరోజ్, కొన్నె సర్పంచ్ స్వర్ణలత శివకుమార్, సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్‌గౌడ్, నక్కవాని గూడెం సర్పంచ్ పోతుల వెంకటేష్, రామచంద్రపురం సర్పంచ్ బొందుగు వినయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయుటీఎస్ కాలమాని ఆవిష్కరణ



**బచ్చన్నపేట, జనవరి 2 ప్రభాతవార్త :**

బచన్నపేట మండలకేంద్రంలో పీఆర్ టియూటిఎస్ మండలఅధ్యక్షులు ఈరగాని సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానినీ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికిగా మండల విద్యాశాఖాధికారి వెంకట్‌రెడ్డి, బచన్నపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె.వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పిఆర్ టియూటిఎస్ జనగామ జిల్లాఅధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పిఆర్ టియుటిఎస్ సంఘం ద్వారానే సాధ్యమని తెలియజేస్తూ త్వరలోనే రెండు డిఎలు, నూతన హెల్త్‌కార్డ్స్ మెరుగైన పిఆర్‌సి సాధనకోసం ఎంఎల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి జి.రవీందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు నరేంద్రచారి, రాష్ట్ర బాధ్యులు దాస్యంవేంకట కృష్ణ, జిల్లా కార్యదర్శి తుంగ సారయ్య, సురేష్, కరుణాకర్, వెంకటేశ్వర్లు, కిషన్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణంరాజు, నాగరాజు, జైపాల్‌రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## రోడ్డుభద్రత మాసోత్సవాల్లో సీట్‌బెల్ట్‌పై అవగాహన



**జనగామ టౌన్, జనవరి 2 ప్రభాతవార్త :**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఈనెల 1వ తేదీనుంచి 31వ తేదీలలో నిర్వహించు అవగాహన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో వాహనదారులకు సీట్‌బెల్ట్‌పై అవగాహన కల్పించారు. సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం వలన జరిగే ప్రమాదాలు, పెట్టుకుంటే వాటివల్ల కలిగే లాభాలను వాహనదారులకు వివరించారు. సీట్‌బెల్ట్ ధరించకుండా వాహనం నడిపే వారికి వినూత్నంగా పూలు ఇచ్చి వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏఎంవీఐ మహేష్‌గౌడ్, కానిస్టేబుల్ సమద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18న జరిగే బహిరంగసభ విజయవంతం చేయాలి



**రఘునాథపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :**

సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో ఈనెల 18న జరిగే భారీ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రఘునాథపల్లి, కంచనపల్లి గబ్బెట, బానాజీపేట, శ్రీమన్నారాయణపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు, పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ వందసంవత్సరాల ముగింపు ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చొప్పరి సోమయ్య, మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేష్, నాయకులు పసుల దానియేల్, ముప్పిడి ఎల్లయ్య, తూడి రేణు బాబు, శ్రీను, భాషాపాక లత, గొంగళ్ల వెంకటయ్య, శ్రీకాంత్, నాల్కపల్లి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయండి



**నర్మెట, జనవరి 2 ప్రభాతవార్త :**

సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 18న తలపెట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి అన్నారు. శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు 40దేశాల ప్రతినిధులు హాజరు కానున్నారని, ఈ సందర్భంగా జీబుజాతాను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్మికులు కర్షకులు అంతా ఒక్కటై అధిక సంఖ్యలో మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, మండల కార్యదర్శి పాతూరి ప్రశాంత్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, జిల్లా రైతుసంఘం నాయకులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తీరని యూరియా కష్టాలు

## పత్తాలేని అధికార పార్టీ ఎమ్మెల్యేలు,మంత్రులు

నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త

రైతులకు యూరియా కష్టాలు తీరడంలేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగ మంచులో తీవ్రచలిలో యూరియా కోసం రైతులు,మహిళలు క్యూ లైన్ లో ఉంటున్నారు. నర్సంపేట నియోజకవర్గంలో, వరంగల్ జిల్లాలో ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి దాపురించిందన్నారు. స్వయంగా కలెక్టర్ క్యూ లైన్ లను పరిశీలించవలసిన పరిస్థితి ఉందన్నారు.రైతులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రెండు సంవత్సరాలుగా రైతులకు తీరని యూరియా కష్టాలు మొద్దు నిద్రలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందన్నారు. యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు సమీక్ష లేదు, అంచనా లేదన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు వ్యవసాయ అధికారులు జిల్లాలో ఇప్పటివరకు ఒక్క సమీక్ష నిర్వహించలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో, జిల్లాలో ప్రతి సీజన్ కుసాగు అంచనాల పైన వ్యవసాయ అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు సరిపడా యూరియా నిల్వలను అందుబాటులో ఉంచామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు యూరియా ఉందని చెబుతారు ,కానీ గ్రామాలలో మాత్రం రైతులకు యూరియా న రి వ డా



ఇవ్వరన్నారు. ఈ ప్రభుత్వానికి యాసంగి సాగు పైన అంచనా లేదు, రైతులకు యూరియా సకాలంలో అందించే ఉద్దేశం లేదన్నారు. మొన్నటి ఎన్నికలలో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంటే మోఖం చాటేసారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా పంపిణీ సక్రమంగా కొనసాగించాలని, లేనిచో రైతుల పక్షాన ఉద్యమాలు ఉధృతం చేయక తప్పదన్నారు.




## గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరీని ఆవిష్కరించిన పెద్ది



నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త

గ్రీన్ స్టార్ హాస్పిటల్ 2026 సంవత్సర డైరీలను నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్లు శానబోయిన రాజ్ కుమార్, గోనె యువరాజు ,సుంకరి సంతోష్ రెడ్డి, ఎండి జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామా వెంటనే అమలు చేయాలి

నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త

పెండింగ్ లో ఉన్న సాదా బైనామా అప్లికేషన్లను వెంటనే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గం తరపున వరంగల్ రోడ్డు సర్కిల్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంఆర్వో, ఆర్డీవో కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగినట్టు తిరుగుతున్న రైతుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని అందులో ముఖ్యమైనది ఈ సాధ బైనామా అని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 కంటే ముందు సాదా కాగితాల ద్వారా



స్టాంప్ కాగితాల కొనబడిన భూములను పట్టా కల్పిస్తామని 2020-2021 సంవత్సరంలో ధరణి పోర్టల్ని పెట్టి ఆ పోర్టల్ ద్వారా మీ సేవలో సాదా బైనామా అప్లికేషన్ తీసుకోవడం జరిగిందన్నారు. దీనివల్ల రైతులకు ఎటువంటి పట్టాలు కాలేదు ఎలాంటి మేలు జరగలేదని అన్నారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో తొక్కుతానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను తీసుకొచ్చి రైతుల అన్ని భూ సమస్యలను పరిష్కరిస్తామని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా ఎటువంటి పరిష్కారం చూపకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో 2023 పోటీ చేసిన అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు కూనమళ్ళ పృధ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పొదిల్ల రామ్‌చందర్, గంగిడి మహేందర్ రెడ్డి,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నర్సంపేట పట్టణ కమిటీ నాయకులు, వివిధ మోర్చాలా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెడిటేషన్‌పై సర్టిఫికేట్ కోర్సు ప్రారంభం




నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెంపొందించడం కోసం ప్రత్యేకంగా మెడిటేషన్ (ధ్యానం) సర్టిఫికేట్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, కోర్సు కోఆర్డినేటర్ కమలాకర్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ జనవరి 231 వరకు నిర్వహించనున్న 30 రోజుల కోర్సు వివరాలను వెల్లడించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారు. వారిలో మానసిక ప్రశాంతతను నింపి, క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవాటు చేయడానికి ఈ ధ్యాన కోర్సు ఎంతగానో దోహదపడుతుంది. అందుకే కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. విద్యార్థులే కాకుండా ఆసక్తి గల వారు ఎవరైనా ఇందులో చేరి తమ అంతర్గత శక్తిని పెంపొందించుకో వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్, సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎమ్.సోమయ్య తమ యొక్క యోగా అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

# ఎల్లాయిగూడెంలో విద్యార్థుల చలి మంటలు

చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త

మండలంలోని ఎల్లాయిగూడెంలో ప్రభుత్వ, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం చలిమంటలు



వేసుకున్నారు. గత కొద్ది రోజుల నుంచి చలి



తీవ్రత పెరుగుతుంది. కాగా శుక్రవారం ఉదయం నుండి సుమారు పది గంటల వరకు చలి మంచు దుప్పటిలాగా కురువ సాగింది. కనీసం ఒకరికొకరు కనపడకుండా మంచు కురియ సాగింది. కాగా అధికంగా మంచు కురుస్తున్నప్పటికీ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు వేలకే చేరుకున్నారు. ఈ క్రమంలో చలి తీవ్రతను తట్టుకోలేక అక్కడే చలి మంటలు వేసుకున్నారు.

**-అలుముకున్న మంచుదుప్పటి...**

శీతాకాలంలో శుక్రవారం కురిసిన మంచు గతంలో ఎన్నడూ లేని విధంగా కనిపించింది. తెల్లవారి మొదలుకొని 10 గంటలు దాటినా నిమిష నిమిషానికి మంచు తీవ్రత పెరగసాగింది. చిరుజల్లు లాగా మంచు పడుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా రోడ్ల పైన వాహనదారుల ప్రయాణానికి ఆటంకం ఏర్పడింది. ప్రమాదాలు ఎక్కడ జరుగుతాయో అని రాకపోకలు కొనసాగాయి. ఏదేమైనా హిమాలయ పర్వతాలను, మంచుకొండలను తలపించేలా ఉండడంతో ఎంతోమంది ఆశ్చర్యపోయారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యం



చెన్నారావుపేట,జనవరి 2,ప్రభాతవార్త

సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యమని మండలంలోని అక్కల్ చెడ గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ అన్నారు.స్థానిక గ్రామపంచాయతీ మొదటి సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పైన చర్చించారు.అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు. మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని చేస్తూ ఆదర్శంగా నిలుస్తామన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి చేరాలు వార్డు సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట,జనవరి 2,ప్రభాతవార్త

మండలంలోని లింగాపురం గ్రామంలో బాధిత కుటుంబానికిప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల గ్రామానికి చెందిన పల్లాటి సబిత విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ ఘటన పట్ల స్థానిక ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విచారం వ్యక్తం చేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.తమ వంతు సహాయంగా వారి కుటుంబానికి ఆర్థిక సాయం



అందించి మనోధైర్యాన్ని కల్పించారు. భాస్కర్ ఉపాధ్యాయులు ఇంద్ర కరుణాకర్ రెడ్డి కిషన్ జయంతి పద్మ గంగాధర్ శ్రీహరి కల్పన సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన సింగరేణి కార్మిక నాయకులు

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజీరెడ్డి సమక్షంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు టీబీజీకేఎస్ లో చేరారు.సింగరేణి కార్మిక సంఘాల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్, హెచ్ఎంఎస్ ఫిట్ సెక్రెటరీ అనిల్ రెడ్డి, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రెటరీ సాంబయ్యతో పాటు మొత్తం 30 మంది హెచ్ఎంఎస్, ఐఎన్టీయూసీ నాయకులు టిబీజీకేఎస్ లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో వెంటనే యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపితేనే కార్మికుల సమస్యలకు నిజమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్మికుల హక్కులను కాపాడడంలో టిబీజీకేఎస్ ముందుంటుందని స్పష్టం చేశారు. కార్మికుల నమ్మకాన్ని పొందిన సంఘమే రాబోయే రోజుల్లో బలంగా నిలుస్తుందని అన్నారు. సింగరేణిలో యూనియన్ ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

### ఓసీ సింహగర్జన సభ విజయవంతం చేయాలి

### ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జైపాల్ రెడ్డి

**భూపాలపల్లి టౌన్, జనవరి 02 ప్రభాతవార్త :**



ఓసీ ల హక్కుల కోసం ఓసీ కులాల ప్రజలు కలిసి కట్టుగా కదం తొక్కాల్సిన సమయం ఆసన్నమైందని ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రెడ్డి సంఘం, ఆర్యవైశ్య సంఘం, వెలుమ సంఘం అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఓసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సింహ గర్జన బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేము ఏ కులానికి వ్యతిరేకం కాదని ఓసీ కులాల హక్కులు, సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని అన్నారు. ఈ నెల 11వ తేదీన హన్మకొండ లోని ఆర్ట్స్ కాలేజీలో జరిగే ఓసీ సింహ గర్జన సభను విజయవంతం చేయడానికి యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ ఆదాయ పరిమితి 5లక్షల నుండి పది లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఒకసారి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తీసుకుంటే ఐదు సంవత్సరాలు ఉపయోగపడేలా మార్పులు చేయాలని అన్నారు. అన్ని కులాలకు ఉద్యోగ వయో పరిమితి ఒకే రకంగా ఉండేలా చట్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓసీ జేఏసీ నాయకులు శిరుప రాజయ్య, బిల్ల రాజిరెడ్డి, జనగామ కరుణాకర్ రావు , దొడ్డ రాజు, పల్లెర్ల రవికుమార్, రేగురి సురేష్ కుమార్ ,మామిడాల రవీందర్ రెడ్డి, పాడి మహేందర్ రెడ్డి, ముత్తిరెడ్డి మధుకర్ రెడ్డి, చుండి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏసిఎంఓ శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టియు సి నాయకులు

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆస్పత్రి ఏసీఎంవో డాక్టర్ పద్మజ ను శుక్రవారం ఐ ఎన్ టి యు సి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫిట్ సెక్రటరీ మెహబూబీ, జనరల్ సెక్రెటరీ రాజేందర్, మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, సెంట్రల్ సెక్రటరీ చేరాలు, నాయకులు దుర్గాప్రసాద్, వామన్ రావు, ఆకుల శ్రీనివాస్, శశి, సాగర్, ప్రవీణ్, సిహెచ్ శ్రీనివాస్, రాములు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## మృత కుటుంబాలకు వితరణ

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోనికేటీకే-5 ఇన్‌క్లైన్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన దివంగత కురపాటి శ్రీనివాస్ (మున్షీ) మరియు దివంగత ఉప్పు వెంకటేశ్వర్లు (జనరల్ అసిస్టెంట్) కుటుంబ సభ్యులకు సామాజిక భద్రతా నిధి (సోషల్ సెక్యూరిటీ ఫండ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కేటీకే-5 ఇన్‌క్లైన్ మేనేజర్ మాచర్ల రమేష్ చేతుల మీదుగా చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేయబడినవి. దివంగత ఉద్యోగుల కుటుంబాలకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మేనేజర్ తెలిపారు. సామాజిక భద్రతా నిధి ద్వారా అందించిన ఈ ఆర్థిక సహాయం కుటుంబాలకు కొంతమేర ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్ కుమార్, పిట్ సెక్రటరీలు దోర్నాల తిరుపతి, గట్టు రాజు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి పరామర్శ

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఆరెల్లి నరేందర్ ఇటీవల మృతి చెందగా శుక్రవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. గత కొన్ని సంవత్స రాలుగా పలు పత్రికలలో పనిచేసిన నరేందర్ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం దశదినకర్మ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ హరీష్ రెడ్డి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఆయన వెంట కాంపల్లి శేఖర్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**చిట్యాల, జనవరి 2 ప్రభాతవార్త:**



మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన అడ్వకేట్ జగదీశ్వర్, బిజెపి ములుగు జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్ ల తల్లి గంగిశెట్టి భాగ్యలక్ష్మి ్మ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, బిజెపి నాయకులు సుద్దాల వెంకన్న, పాలకుర్తి ప్రశాంత్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, మాజీ మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్, యువ మోర్చా జిల్లా నాయకుడు బండి రవీందర్ తదితరులు ఉన్నారు.

## నేడు ఉపాధిహామీ ప్రజావేది

**మొగుళ్లపల్లి, జనవరి2, ప్రభాత వార్త:**

మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నేడు(శనివారం) ఉపాధిహామీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సురేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 25 గ్రామ పంచాయితీల యొక్క 01.04.2024 నుండి 31.03.2025 వరకు చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సభకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని వారు కోరారు.

## పర్సనల్ మేనేజర్ ను కలసిన నాయకులు

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా సింగరేణి పర్సనల్ మేనేజర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్ ను శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ లైసెన్ ఆఫీసర్ రావూరి చంద్రశేఖర రావు, భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ గడిపి చక్రపాణి, బ్రాంచ్ నాయకులు మాతంగి రమేష్, సోతుకు సమ్మయ్య, భద్రయ్య, నాగరాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## భీమ్ గణపసముద్రాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి, జనవరి 02, ప్రభాతవార్త**

భూపాలపల్లి మండలం భీం ఘనపూర్ చెరువును శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలోని భీమ్ ఘన్పూర్ చెరువు వద్ద ఉన్న దేవాదుల ప్రాజెక్ట్ ఇంటెక్ నుండి వచ్చే నీరు ఈ భీంగన్పూర్ చెరువు లో స్టోరేజ్ అయ్యి ఇక్కడి నుండి హనుమకొండ, ధర్మసాగర్, రామప్ప సుదూర ప్రాంతాల వరకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని పంపిణీ చేయబడుతున్నాయి. కానీ ఈ జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అసలు ఎక్కడ ఏ సమస్య ఉంది అనే ఆలోచనే లేకుండా కనీసం రివ్యూ చేయాలనే ఈ ప్రభుత్వానికి సరైన అవగాహన లేక ఆలోచన లేక జనవరి 2వ తారీఖు వచ్చినప్పటికీ ఈ భీమ్ ఘన్పూర్ సముద్రంలో నీరు లేదు. చిన్న కారణం అక్కడ ఇసుక తీయడానికి సరైనటువంటి ఆలోచన చేయకపోవడం వల్ల ఈ రోజు ఇసుక తీయలేకపోయారు.దాదాపు 5000 ఎకరాల ఆయకట్టు ఈ చెరువుపై ఆధారపడి ఉన్నది. నీళ్ళు లేక రైతులు ఇంకా నార్లు పోయలేదు కాబట్టి ఈ చెరువు ద్వారా పోయే కాలువలు, తూములను తక్షణమే రిపేర్ చేయాల్సిన అవసరం ఉన్నది ఈ సందర్భంగా వెంటనే దేవాదుల పంపులను స్టార్ట్ చేసి నీటిని నింపి మత్స్యకారులకు, రైతులకు ఉపయోగపడే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నీటిని పంపిణీ చేసే క్రమంలో చేపలు బయటికి పోతున్నాయనే అక్కడ ఒక్క నెట్ ఏర్పాటు చేయాలని మత్స్యకారుల ఉపాధికి గండి పడకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...వారి వెంట భూపాలపల్లి మండల మరియు పంబాపూర్ గ్రామ రైతులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# ఉద్యోగ సర్వీసులో బదిలీలు, పదోన్నతులు సహజం

**-పదోన్నతిపై వెళ్తున్న వ్యవసాయ శాఖ అధికారిణి**

**-విజయనిర్మలకు ఘన సన్మానం**



మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి 2, ప్రభాతవార్త: ఉద్యోగ సర్వీసులో బదిలీలు, పదోన్నతులు సహజమని ఆయా శాఖల జిల్లా అధికారులు అన్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణిగా విజయనిర్మల విధులు నిర్వహించి వరంగల్‌కు జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్(ఆత్మ) వెళ్తున్న సందర్భంగా జిల్లా స్థాయి అధికారులందరు శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయుటలో కృషిచేసిన విజయనిర్మల సేవలను కొనియాడారు. గత వానాకాల సీజన్‌లో యూరియా కొరత సమయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి రైతులకు సకాలంలో యూరియా అందేలా కృషిచేసినట్లు వారు తెలిపారు. సన్మానించిన వారిలో డిఆర్డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు, జెడ్పిసీఈవో పురుషోత్తం, ల్యాండ్ సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహమూర్తి, హార్టికల్చర్ అధికారి మరియన్న, సివిల్ సప్లై కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, ఏడిఏ శ్రీనివాసరావు, మురళీధర్, ఆయా శాఖల అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## తహశీల్దారు, ఎంపీడీఓలను సన్మానించిన బయ్యారం సర్పంచ్ శాంతి

బయ్యారం, జనవరి 2, ప్రభాతవార్త:



బయ్యారం మండల తహశీల్దారు నాగరాజు, ఎంపీడీఓ దీపికలను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించినట్లు బయ్యారం గ్రామ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మీ వంతు సహాయ సహకారాలు అందించాలని అధికారులను కోరారు. నన్ను సర్పంచ్‌గా గెలిపించేందుకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గుగులోతు కిషన్‌నాయక్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమ, రేలా ఆగిరెడ్డి, మాదే బాబు, బొమ్మగాని సుజాత, తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు, పాలేరు లింకు కాలువను రద్దు చేయాలి

గార్ల, జనవరి 2, ప్రభాతవార్త:



మున్నేరు-పాలేరు లింకు కాలువను రద్దు చేయాలని గార్ల మండల జెఎసి(అఖిలపక్ష కమిటీ) ఏకగ్రీవ తీర్మానం చేసి శుక్రవారం తీర్మాన పత్రాన్ని గార్ల మండల కార్యాలయంలోని సీనియర్ నాయకులు శ్రీరామ్‌కు అందజేశారు. అనంతరం అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలం పూర్తిగా ఏజెన్సీ మండలమని ఈ మండలంలో సుమారు 90శాతం జనాభా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఇందులో అత్యధిక శాతం గిరిజనులు, పెద రైతులు, కూలీలు ఉన్నారని అన్నారు. ఎన్నో రకాల నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వలన ఈ ప్రాంతం అన్యాయానికి గురవుతుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మున్నేరు నీటిని గార్ల మండలం నుండి సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా పాలేరు చెరువుకు తరలించేందుకు 2025మే17న జీవో నెంబర్ 98ని విడుదల చేసూనత నిర్మాణ పనులకు 162కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ జీవోను రద్దు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రాలు చేసినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ప్రాంతానికి తగు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, విశ్వ, సత్యం, వెంకన్న, సక్రు, వెంకట్రావు, రాధాకృష్ణ, ఈశ్వర్ లింగం, షఫీ, రమేష్, రామకృష్ణ, రవి, రాజీవ్, వీరస్వామి, నాగయ్య, దేవా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త:




రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.సాయిచరణ్, వెంకటరెడ్డిలు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని గీతాంజలి స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించడం, వాహనాలను ఓవర్‌టేక్ చేయడం, సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, శీతాకాల సమయంలో రోడ్డుపై ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎంఈవో వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పది కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ

బయ్యారం, జనవరి 2, ప్రభాతవార్త:



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ 2026 క్యాలెండర్‌ను స్థానిక బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం భోజన విరామ సమయంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.దేవేంద్రచారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ 317జీవో పరిష్కారం, సిపిఎస్ రద్దుతో పాటు పెండింగ్ ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేవేంద్రచారి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం ఆర్ యు పిపిఎస్ సంఘం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు హతిరాం, ధనుంజయ్, లక్ష్మినారాయణ, రామేశ్వరరావు, దస్తగిరి, శ్రీనివాస్, రవీందర్, లక్ష్మయ్య, అరుణ, శోభాకుమారి, వెంకటేశ్వర్లు, సునిత, నజీమా, విజయ, సైదాబి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పహారం అందజేత

గార్ల, జనవరి 2, ప్రభాతవార్త:



గార్ల పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో పదొవ తరగతి పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందించే కార్యక్రమాన్ని శుక్రవారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పార్వతిహతిరాం, ఉపసర్పంచ్ షేక్ జరీన బేగం రహీంతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్వతి హతిరాంనాయక్ మాట్లాడుతూ పాఠశాలలో ఉదయం, సాయంత్రం అందించే అల్పాహారంను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. విద్యను ప్రోత్సహించే దిశగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, జెపిఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల సుందర్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొగమంచు నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

**-జిల్లా ఎస్పి శబరీష్**

మహబూబాబాద్ క్రైమ్, జనవరి 2, ప్రభాతవార్త:



పొగమంచు కారణంగా దృశ్య మానత తగ్గి రోడ్డు ప్రమాదాలు అధికం గా జరుగుతున్నందున వాహన దారులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ తెలిపారు. శుక్రవారం ఎస్పి మాట్లాడుతూ పొగమంచు సమయంలో వేగం తగ్గించి వాహనాలు నడుపాలన్నారు. హెడ్‌లైట్స్, ఫాగ్‌లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని, వాహనాల మధ్య తగిన దూరం పాటించాలన్నారు. ఓవర్‌టేక్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదన్నారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.

## ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ ప్రవీణ్‌నాయక్

**-ఘనంగా సన్మానించిన పైడిపల్లి దర్గా భాషా**

బయ్యారం, జనవరి 2, ప్రభాతవార్త:



బయ్యారం మండల కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్‌ని వరంగల్‌లో జరుగుతున్న ఉర్స్ ఉత్సవాలు హజ్రత్ సయ్యద్ నూరుద్దీన్ ఖాద్రి రహమతుల్లా దర్బార్-ఏ-నూర్, పైడిపల్లి దర్గా వరంగల్ భాషా భాయ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ ఉత్సవాల్లో ప్రవీణ్‌నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. దర్గాలో ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ ఉత్సవాల్లో వార్డు సభ్యులు చల్లా సురేష్, భూక్య శ్రీను, కొల్లిపాక రవి, చింతనూరి భాషా, పెనుగొండ పుల్లయ్య, భూక్య బాలకృష్ణ, బానోతు రాజు, ఉన్నాం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

**మొగుళ్లపల్లి, జనవరి2, ప్రభాత వార్త:** మండల కేంద్రంలోని ఎంజేపి పాఠశాలలో శుక్రవారం భూపాలపల్లి ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ బి అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.ప్రజలు ఎలాంటి ఫ్రాడ్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి స్టాక్ మార్కెట్లో పెట్టుబడి తక్కువ సమయంలో ఎక్కువ లాభం లాంటి మోసపూరిత పెట్టుబడి గురించి, డిజిటల్ అరెస్ట్ వంటి బయపెట్టే మరియు మభ్యపెట్టే విధంగా వచ్చే అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. నేరగాళ్ల ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్మోసాలకు గురైన వెంటనే 1990 కు కాల్ చేయాలని, ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్, ఫ్రాడ్ కాల్స్ గురించి మరియు ఏ విధంగా సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ ఆఫీసర్ అని చెప్పుకొని అమాయకులకు కాల్ చేసి డిజిటల్ అరెస్టు




చేస్తున్నాము అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అసలు డిజిటల్ అరెస్ట్ అనేది సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.ప్రజలు ఎలాంటి ఫ్రాడ్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి స్టాక్ మార్కెట్లో పెట్టుబడి తక్కువ సమయంలో ఎక్కువ లాభం లాంటి మోసపూరిత పెట్టుబడి గురించి, డిజిటల్ అరెస్ట్ వంటి బయపెట్టే మరియు మభ్యపెట్టే విధంగా వచ్చే అపరిచిత కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలన్నారు.నేరగాళ్ల ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు.

సైబర్మోసాలకు గురైన వెంటనే 1990 కు కాల్ చేయాలని, ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్, ఫ్రాడ్ కాల్స్ గురించి మరియు ఏ విధంగా సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ ఆఫీసర్ అని చెప్పుకొని అమాయకులకు కాల్ చేసి డిజిటల్ ఆరెస్టు చేస్తున్నాము అని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అసలు డిజిటల్ ఆరెస్ట్ అనేది ఉండదన్నారు.ఎవరికైనా ఇలా సైబర్ నేరస్తులు కాల్ చేసి డిజిటల్ అరెస్టు చేస్తున్నాము అంటే నమ్మకండి వెంటనే 1930 నెంబరి కి కాల్ చేసి రిపోర్ట్ చేయదన్నారు. మ్యాట్రిమోనియల్ సైట్స్, పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్స్ మోసం గురించి, ముఖ్యంగా మీ యొక్క బ్యాంకు డెబిట్ కార్డు క్రెడిట్ కార్డు వివరాలు మరియు బ్యాంకు సంబంధించిన ఓటీపీలు ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాలకు సంబంధించిన సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే యాప్స్ ఇన్స్టాల్ చేసుకోకుడన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## ఆలేరు గ్రామాభివృద్ధికి సహకరించండి

### 'వేం'ను మర్యాధ పూర్వకంగా కలిసిన

### ఆలేరు గ్రామ సర్పంచ్ నాయిని పద్మసత్యపాల్‌రెడ్డి

**నెల్లికుదురు,జనవరి 2, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారులు,ప్రజానాయకులు వేం నరేందర్‌రెడ్డిని శుక్రవారం హైద్రాబాద్ ఆయన నివాసంలో ఆలేరు గ్రామ సర్పంచ్ నాయిని పద్మసత్యపాల్‌రెడ్డి దంపతులు మర్యాధ పూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించి,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆలేరు గ్రామాభివృద్ధికి సహకరించాలని వేం నరేందర్‌రెడ్డిని విజ్ఞప్తి చేసిన క్రమంలో స్పందించిన వేం నరేందర్‌రెడ్డి అభివృద్ధికై తాము ఎల్లవేళల సంపూర్ణ సహాయ సహకాలు అందిస్తామని తెలిపినట్లు తెలిపారు.

## బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసిన తౌటం నవీన్

**చిట్యాల, జనవరి 2 ప్రభాతవార్త:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీసీ వెల్ఫేర్ అధికారి క్రాంతికుమార్ కిరణ్ ను తౌటం నవీన్ మర్యాద పూర్వక ముగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామం లో ఉన్న హాస్టల్ సమస్యల పైన చర్చించారు. మండల కేంద్రం లో ఉన్న బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ని ప్రీ మెట్రిక్ నుండి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ గా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. అలా చేయడంవల్ల హాస్టల్ లో ఇంటర్, డిగ్రీ చదువుకొనే విద్యార్థులు బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో ఉండడం జరుగుతుంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చే ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు హాస్టల్లో ఉండే అవకాశం కల్పించినట్లు అవుతుందని అన్నారు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్ గా అప్ గ్రేడ్ చేయాలి అని కోరడం జరిగిందని చెప్పారు.నవీన్ తెలిపారు. స్పందించిన బీసీ వెల్ఫేర్ అధికారి క్రాంతికుమార్ ఈ విషయాన్ని సంబంధిత పై అధికారులతో మాట్లాడి తప్పకుండ అప్ గ్రేడ్ చేసేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే ఇంటర్, డిగ్రీ వరకు హాస్టల్ అప్ గ్రేడ్ తప్పకుండ చేస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ కృషి చేస్తుందని నవీన్ వివరించారు.

## ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**పర్వతగిరి, జనవరి 2, ప్రభాతవార్త**

ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా స్థానిక సిఐ రాజగోపాల్, ఎంపిఓ శేషు, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్,ఎస్సై భోగ ప్రవీణ్, ఇన్స్పెక్టర్ రియాజ్,సూపరింటెంట్ ముంతాజ్ మరియు అన్ని శాఖల అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు పర్యవేక్షణ పనుల కేటాయింపు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకమండలి సభ్యులు, సెక్రెటరీ మోయినొద్దీన్, దర్గా స్టాఫ్, గ్రామ పంచాయతీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కెయులో పిడిఎస్‌యు మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :**



జనవరి 23, 24, 25 తేదీలలో ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ మొదటిగేటు వద్ద రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు అజయ్, బాలకృష్ణ, కావ్య, అనూష, గణేష్, యాదగిరి, పృథ్వీరాజ్, సాధన, సంగీత, అనిల్, రాజ్‌కుమార్, శ్రీకాంత్, చారి, వంశీ, వినయ్, శ్రీజ, రచన, సౌమ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

**కాటారం, జనవరి 2, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామరకుంట గ్రామానికి చెందిన కోడిపల్లి కిష్టయ్యమరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాసాని రవి, బిఆర్ఎస్ నాయకులు నరివేద్ది శ్రీనివాస్, జిల్లెల్ల శంకర్, రామిశెట్టి రాజు, రామిశెట్టి ఆంజనేయులు, నర్సయ్య, దుర్గం రాకేష్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### గోపాలపురం సర్పంచ్ గొర్రె శశి

**చిట్యాల, జనవరి 2 ప్రభాతవార్త:** కిషోర్ బాల బాలికలను విధిగా అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని



మండలంలోని గోపాలపురం సర్పంచ్ గొర్రె శశి అన్నారు. గ్రామంలోని అంగన్ వాడి టీచర్లు శ్రీదేవి, జ్యోతి, నీలో వర్ణ లు ఏర్పాటుచేసిన ఆరోగ్యలక్ష్మి మ సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గొర్రె శశి హాజరై మాట్లాడారు. గ్రామంలో ఉన్న అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాలను టీచర్లు సమయపాలన ప్రకారం నడిపించాలని తెలిపారు. అంగన్ కేంద్రాల్లోని సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కేంద్రాల్లోని కిశోర బాలబాలికలకు టై, బెల్టులు అందిస్తామని, అలాగే పదవ తరగతి విద్యార్థులకు సైకిలను ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ జయప్రద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్, గ్రామస్తులు సాంబయ్య, రాజు, అనిల్, మహిళలు పాల్గొన్నారు.

## బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్

**టేకుమట్ల జనవరి 2 ప్రభాతవార్త**



టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామ సర్పంచ్ నాంపల్లి వీరేశం శుక్రవారం అంగన్వాడి సెంటర్లో టి హెచ్ ఆర్ పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నపిల్లలకు ఇమ్యూనిటీ అందించే పోషక ఆహార పదార్థాలను అందిస్తూ. వారికి చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలకు పల్లి పట్టీలు అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి టీచర్స్ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కుమార్, అంగన్వాడి టీచర్స్, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

**కొత్తగూడ జనవరి 02 ప్రభాతవార్త :**

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే నని మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ  ్మనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని  మండల విద్యా వనరుల కార్యాలయం వద్ద తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ను టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు తీగల రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుమ్మడి లక్ష్మీ  ్మనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం, వారు ఉన్నతంగా ఎదిగి, సేవాభావం కలిగి ఉండడాన్ని ఉపాధ్యాయులు ప్రథమ కర్తవ్యంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు నిత్యం ఉన్నతంగా, వినూత్నంగా ఆలోచించే విధంగా బోధించాలన్నారు. సమయాపాలన, అంకితభావం, వినూత్న పద్ధతులతో బోధన చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నతంగా ఎదుగుతారు



అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనకు నూతన ఉత్సాహంతో పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేడ నరసింహారావు, పోలారం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సౌమ్య , ఉపాధ్యాయులు రణేశ్వర్, సూర్యనారాయణ, రవి ,యాదగిరి, భరత్, శంకర్ లాల్, కోటేశ్వర్, కిషన్ ,వెంకన్న, సాంబయ్య పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త :**

మచ్చర్ల శివారు అటవీ ప్రాంతంలోని దేవుని గుట్టపై కొలువై ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ సమీపాన నూతనంగా నిర్మించనున్న భ్రమరాంబికా దేవి గుడి నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడిగె సతీష్ గౌడ్ మాట్లాడుతూ దేవుని గుట్టపై వెలసిన మల్లికార్జున స్వామి జాతర ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ఘనంగా నిర్వహిస్తారని, భ్రమరాంబికా దేవి ఆలయ నిర్మాణం తర్వాత ఈ జాతర మరింత ఆధ్యాత్మికతను సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చర్ల గ్రామ సర్పంచ్ కొట్టెం వసంత కృష్ణ, యాదవ



సంఘం పెద్దలు కాడబోయిన నర్సయ్య, ఆవుల రాములు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త**

పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షుడు రవిచంద్ర కోరారు. సంగం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా స్థానిక బాలుర హై స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిఆర్సి ని అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏల మంజూరు, సరెండర్ లీవ్స్, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లుల క్లియరెన్స్ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్  పరీక్ష నుండి మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈఓ రవికుమార్, సంఘం మండల కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు, చింత బాలయ్య, పొనక విజయ్, కమలాకర్ రెడ్డి షాహిదలీ, గోపీనాథ్, రజిత, హెచ్ఎంలు సుజాత, ఫరూక్, మంగీలాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప ఇరుముడి పూజా

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త**



కోబల్ తండా దుర్గమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప దీక్ష స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేసముద్రంలోని శ్రీధర్మ శాస్త అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి విష్ణు నారాయణ పొట్టి  చేతుల మీదుగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, గురు స్వాములు భూక్యా బాలాజీ, బోడ బిచ్య, భూక్యా విజేందర్, ధరవత్ శ్రీను, బోడ కిషన్, బోడ సాయిలతో పాటు ఇతర స్వాములు భూక్యా నాగరాజు, మంగ్య, బోడ భాస్కర్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు. ఇరుముడి ధరించిన స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు.

## విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం

**గంగారాం జనవరి 01ప్రభాత వార**



విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం  అయినా సంఘటన శుక్రవారం రాత్రి గంగారాం మండలం మడగూడ లో చోటు చేసుకుంది బాధితుడు యాప కిరణ్  తెలిపిన వివరాల ప్రకారం  రాత్రి తొమ్మిది గంటలకు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో విద్యుత్ షాక్ అయి ఒక్కసారిగా పెద్ద మంట రావడం తో  భయం తో బయటికి పరుగులుతీశామని బయటికి వచ్చేసరికి భారీ మంటలతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది, ఇంటిలో నాగదు తో పాటు సామాగ్రి, ధాన్యం కూడా కాళీ బూడిద అయిందని సుమారుగా 3లక్షల రూపాయలు ఆస్థి నష్టం జరిగిందని వారు అన్నారు నిను నిరుపేద కుటుంబం కూలి పనులు చేసుకొని కుటుంబాన్ని వెళ్ళతీసుకుంటాను అని నాకు ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని కోరుకుంటున్నాడు

## కాజీపేట ట్రాఫిక్ పోలీస్ రోడ్ భద్రత అవగాహనా కార్యక్రమం

**కాజిపేట్ జనవరి 02(ప్రభాతవార్త)**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సీఐ,పిట్టల.వెంకన్న 31తారీకు డిసెంబర్ 2025 రోజు డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబట్టిన అందరికీ రోడ్ భద్రత అవ గాప ానా కాం ్యక్రమం ని ర్వ వి ా ం చి



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమం లో ఎస్సై లు శ్రవణ్ కుమార్,కనకచంద్రంలు పీస్ సిబ్బంది పాల్గొన్నారు





## బావిలో పడి యువతి మృతి

**గూడూరు, జనవరి 2, ప్రభాతవార్త :**



తేజావత్ రామ్ సింగ్ తండా శివారు దొడ్డి తండాకు చెందిన గుగులోతు అఖిల(18) అనే యువతి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. అఖిల శుక్రవారం తన తండ్రితో కలిసి మేకలు తోలుకొని పక్కనే ఉన్న చేను వద్దకు వెళ్ళిందని, మేకలు తోలుతున్న క్రమంలో అక్కడే ఉన్న వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు కాలు జారి పడి మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి సూర్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పచ్చని చెట్టు నరికి పర్యావరణం దెబ్బ తీశారు

**నిస్తేజంగా అటవీశాఖ అధికారులుసిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**

**గోవిందరావుపేటప్రభాతవార్త :**



పచ్చని చెట్టు నెలకూల్చి పర్యావరణానికి తీరని నష్టం చేశారని, సిపిఐఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పసర గ్రామంలో నార్లాపూర్ ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గల పచ్చని చెట్టు ప్రజలందరికీ నీడనిచ్చేదని ఆయన అన్నారు.అలాంటి చెట్టును నరకడం ద్వారా ప్రజలు,జంతుజాలం,పక్షులు, నీడ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. పసర గ్రామపంచాయతీ అధికారులు, మరియు పోలీసులు,మరియు ఎలక్ట్రిసిటీ అధికారులకు దగ్గరుండి చెట్టును, నరికి వేయడం అన్యాయమని అన్నారు. ఎండాకాలం వస్తే మారుమూల గ్రామాల ప్రజలు చెట్టు కింద సేద తీరేవారని ఇవన్నీ ఆ అధికారులకు కనపడలేదా, అని ఆయన ప్రశ్నించారు.కొత్తగా ఎన్నికైన పసర గ్రామపంచాయతీ పాలక మండల కి, కనీస అవగాహన లేకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఫారెస్ట్ కార్యాలయంకు ఆనుకొని ఇంత జరుగుతున్న అటవీ శాఖ  యంత్రాంగం స్పందించకపోవడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని పదవ తరగతి బోధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు.ఎన్నికల కారణంగా, అలాగే సంక్రాంతి సెలవుల వల్ల కొన్ని పని దినాలు కోల్పోయినప్పటికీ, అందుబాటులో ఉన్న సమయాన్ని సమర్థవంతంగా వినియోగించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సెలవుల సమయంలో చాలా మంది విద్యార్థులకు ఇంటివద్ద చదివే వాతావరణం లేకపోవచ్చని పేర్కొని, అటువంటి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.సిగ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి అని, ప్రతి పాఠశాలలో 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఈసారి 200 సైకిళ్లు అందించనున్నట్లు విద్యార్థులకు తెలియజేయాలని చెప్పారు.పాల్గొన్నారు.

## అధ్యాపకుల సమస్యలను తమ పరిధిలో పరిష్కరిస్తాను

**- కేయు విసి ప్రతాపరెడ్డి**

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద, పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను తమపరిధిలో ఉన్న మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కర్ణాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమానికి ఆచార్య ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 1976 కాలంలో కేవలం 3కళాశాలలు మాత్రమే ఉండేవని, వాటిలో వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఒకటని గుర్తు చేశారు. శతాబ్దానికి చేరువైన సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాల ఔన్నత్యాన్ని మరింత పెంపొందించేందుకు అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఏ కార్యక్రమాన్ని చేపట్టాలన్నా కార్యనిర్వాహక మండలి అనుమతి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడారు. అనంతరం అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్జీవో సంఘం నాయకులు సుశీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యం

**- మహిళాశక్తి పథకంతో మహిళల ఆర్థికప్రగతి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



మహిళలకు అనువైన, ఆర్థిక ఎదుగుదలకి ఇందిరా మహిళాశక్తి పథకం ఎంతగానో దోహద పడుతుందని, దీనితో మహిళలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా జనగామ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సౌజన్యంతో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాళ్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయంసహాయక సంఘాలకు చెందిన మహిళలు బ్యాంకు లింకేజీ ద్వారా, స్త్రీనిధి నుండి పొందిన రుణాన్ని సద్వినియోగం చేసుకుని స్థిరమైన జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం మహిళల సాధికారతకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని పూర్తిగా వినియోగించుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నతరహా వ్యాపారాల ద్వారా నిరంతర ఆదాయం పొందుతూ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా, స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపార నిర్వహణలో నైపుణ్యాలు పెంపొందించుకొని, నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు స్వావలంబన దిశగా ముందడుగు వేయడానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అన్నారు. సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ ఆవరణలో రూ. 1.20లక్షల పెట్టుబడితో జైసాయివర్ధన్ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు వి. శృతి, అలాగే మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 1.25లక్షల పెట్టుబడితో వారాహి మహిళా పొదుపుసంఘం సభ్యురాలు గజవెల్లి శశిరేఖ ప్రతాప్‌లచే వనిత టీ స్టాళ్ల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాళ్ల ద్వారా ఆయా మహిళలకు నిరంతర ఉపాధి కలగడంతోపాటు ఇతర స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదర్శంగా నిలువనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హర్షవర్ధన్, మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాలసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి పై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

**-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

**నర్సంపేట, జనవరి 2, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాజీ ఎమ్మెల్యే పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 25వ వార్డులో దాదాపు 50 లక్షల రూపాయలతో చేపట్టుతున్న సీసీ రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులను మరిచి కేవలం రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు దొంతి మాధవరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం జరుగుతుందని అన్నారు. దానికి ఉదాహరణ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా స్వయంగా వారి చేతుల మీదుగా రూ..608 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభించుకున్న విషయాన్ని ప్రతిపక్ష నాయకుడికి గుర్తు చేయడం జరుగుతుందని, శాసనసభ్యుడిగా ఎన్నికైన వెంటనే నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలకు అందించి నేడు దాదాపు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు, నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు శాసనసభ్యులు దొంతి సహకారంతో 200



కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజ్ నిర్మాణం కొరకు 150 కోట్లు, నర్సింగ్ కాలేజ్ నిర్మాణం కొరకు 25 కోట్లు, 40 కోట్లతో పంచాయతీరాజ్ శాఖ నుండి అన్ని మండలాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలు, ఆర్ అండ్ బి శాఖ నుండి 12,85 కోట్లతో జల్లి నుండి లింగగిరి వరకు, 17 కోట్లతో చెన్నారావుపేట నుండి కేసముద్రం వరకు, 16 కోట్లతో నెక్కొండ నుండి సంగెం వరకు డబల్ రోడ్ల నిర్మాణం, నర్సంపేట నుండి వరంగల్ వరకు ఫోర్ లైన్ రోడ్, అదే విధంగా నియోజకవర్గంలో అనేక డబుల్ రోడ్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా 15 కోట్లతో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు మరియు సైడ్ కాలువల నిర్మాణాలు చేపడుతున్నామని, నేడు నర్సంపేట మున్సిపాలిటీలో 30కోట్లతో నిధులతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణాలు చేస్తున్నామన్నారు, అదేవిధంగా ఇటీవల గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన మా గౌరవ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు నర్సంపేట మున్సిపాలిటీ కొరకు ప్రత్యేకంగా 40 కోట్ల నిధులు మంజూరు కోరగా స్పందించిన గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు నిధులు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని మరో మారు మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి గుర్తు చేయడం జరుగుతుందని అన్నారు, నర్సంపేటలో ఇటీవల జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో వివిధ అభివృద్ధి పనులపై దొంతి మాట్లాడుతూ నియోజకవర్గానికి అదనంగా 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కోరగా ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీని ప్రతిపక్ష నాయకుడు మర్చిపోవద్దన్నారు, నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పతో పనిచేస్తున్న దొంతి మాధవరెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు, దాతలు పేద ప్రజలకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాన్ని కూడా అక్రమంగా మీ సొంత నాయకుల పేర్లపై మార్చుకొని అమ్ముకొని సొమ్ము చేసుకున్న విషయాన్ని మర్చిపోయి కమిషన్లు తీసుకునే సంస్కృతిపై మీరు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, చింతల కార్తీక్ రెడ్డి, మెరుగు కిరణ్, భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ చేయాలి

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

**నర్సంపేట/ చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త**

యూరియా కంపెనీ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ఎరువుల పంపిణీ కేంద్రాన్ని, అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని ఎరువుల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీలో యూరియా నిల్వలు, యూరియా టోకెన్ల పంపిణీ విధానం, రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడారు. యూరియా పంపిణీ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సౌకర్యంగా యూరియా పొందేందుకు ఎక్కువ సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు తన పంట విస్తీర్ణం ఆధారంగా మాత్రమే ఎకరానికి ఒక్క బ్యాగ్ యూరియా తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట వేసిన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాలని తెలియజేశారు. నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 430 బస్తాలు, రామవరం గ్రామంలో 420 బస్తాలు, బంజీపేట్‌లో 170 బస్తాలు, చెంద్రాయపల్లిలో 170 బస్తాలు, జగన్నాథపల్లిలో 80 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో 444 బస్తాలు, జల్లి గ్రామంలో 444 బస్తాలు, అక్కలచెడ్ గ్రామంలో 444 బస్తాల యూరియా పంపిణీ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. గోడౌన్‌లో ప్రస్తుతం 5,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందేలా పంపిణీ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిభాయిఫూలే జయంతి వారోత్సవాలను విజయవంతంచేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :**

డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్(డిఎస్ఎ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించే సావిత్రిభాయిఫూలే 195వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని కేయూ మొదటి గేటు వద్ద కరపత్రాన్ని శుక్రవారం డిఎస్ఎ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ విద్యార్థి సంఘం



నాయకులు శ్రవణ్, వెంకటేష్, సూర్య, శివ, శశి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.